కర్నూలు | నంద్యాల
వార్త
29 ఏప్రిల్ , 2023 శనివారం పేజీలు 4

కళలను,కళాకారులను ప్రోత్సహించేందుకు టిజివి గ్రూపు సంస్థలు ఎప్పుడు ముందుంటాయి..

- టిజి భరత్

కర్నూలు కలెక్టరేట్, ఏప్రిల్ 28,ప్రభాతవార్త : మన సంస్కృతి,సాంప్రదాయాలకు అద్దం పట్టే కళలను,కళాకారులను ప్రోత్సహించేందుకు టిజివి గ్రూపుసంస్థలు ఎప్పుడు ముందుంటాయని టిజివి గ్రూప్ సంస్థల జూనియర్ సిఎండి,కర్నూలు అసెంబ్లీ టిడిపి ఇంచార్జ్ టిజీ భరత్ అన్నారు. కర్నూలు నగర శివారులోని మాంటిసోరి ఇండస్ పాఠశాలలో నృత్య జ్యోతి డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సౌత్ ఇండియా పీస్ కాన్ఫరెన్స్,ఇండియన్ డాన్స్ ఫెస్టివల్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నృత్య జ్యోతి డాన్స్ అకాడమీ వ్యవస్థాపకులు డాక్టర్ కెవి భార్గవ్‌కుమార్,సౌత్ ఇండియా ప్లీజ్ కాన్ఫరెన్స్ కమిటీ సభ్యులు సత్యపాల్ దీపక్,మాల్వి గౌరీ,బిల్హరి తది తరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిజీ భరత్ మాట్లాడుతూ కర్నూలు నగరంలో నృత్య జ్యోతి డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో ఇండియన్ డాన్స్ ఫెస్ట్ చేయడం అభినందనీయమని చెప్పారు. నగరంలో కలలను, కళాకారులను ప్రోత్సహించేందుకు టిజీవి గ్రూపు సంస్థలు ఎప్పుడు ముందుంటాయని వివరించారు. టిజీవి కళాక్షేత్రం ద్వారా నాటక రంగంతో పాటు ఇతర కలలను కూడా

ప్రోత్సహిస్తున్నామని వివరించారు. నగరంలో ఏర్పాటు చేసిన ఇండియన్ డ్యాన్స్ ఫెస్టివల్‌లో దేశంలోని 14రాష్ట్రాల నుంచి కళాకారులు హాజరై నృత్య ప్రదర్శన చేయడం అభినందనీయమన్నారు. ఇండియన్ డాన్స్ ఫెస్టివల్‌లో భాగంగా ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శనలు అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. అనంతరం నృత్య జ్యోతి డ్యాన్స్ అకాడమీ వ్యవస్థాపకులు డాక్టర్ కెవి భార్గవ్ కుమార్ మాట్లాడుతూ తాము ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. దేశంలోని 14 రాష్ట్రాల నుంచి పాల్గొన్నం దుకు కళాకారులు హాజరు కావడం జరిగిందని వివరించారు. మూడురోజుల పాటు జరిగే ప్రదర్శనను ప్రజలు తిలకించి ఆదరించాలని కోరారు.

రైతన్నలకు పెద్దపీట..

- మంత్రి గుమ్మనూరు జయరాం

ఆలూరు,ఏప్రిల్ 28,ప్రభాతవార్త : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతన్నలకు పెద్దపీట వేశారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు.శుక్రవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆలూరు నియోజకవర్గంలోని హాలహర్వి మండలం చింతకుంట గ్రామ రైతుభరోసాకు చెందిన రమేష్ అనే రైతు గ్రూపుకు వైఎస్సార్ యంత్ర సేవ పథకం కింద ట్రాక్టర్‌ను మంత్రి జయరాం అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని భావించిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలోని రైతన్నలకు ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వ్యవసాయానికి పెద్దపీట వేశారన్నారు. తండ్రి అడుగుజాడల్లో తనయుడు సిఎం జగన్ అన్ని రంగాల్లో రైతన్నలకు పెద్దపీట వేశారన్నారు. వైఎస్సార్ యంత్ర సేవ పథకం కింద ప్రతి గ్రామంలో ఐదుగురు రైతుమిత్ర గ్రూపులకు రూ.15లక్షలు విలువ చేసే ట్రాక్టర్‌ను రైతువాటా 10శాతం,40శాతం సబ్సీడీ,50శాతం బ్యాంకు రుణం ఆధారంగా రైతు గ్రూపులకు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో హాలహర్వి వైస్ ఎంపిపి నాగేష్ నాయుడు,బ్యాంకు మేనేజర్ శ్రీనివాసులు,రైతులు పాల్గొన్నారు.

లోకేశ్.. జోష్..!

- ఎమ్మిగనూరు నియోజక వర్గంలో యువగళం
- స్వాగతం పలికిన బివి.జయనాగేశ్వర రెడ్డి
- యువగళంలో జనహోరు

"ఆపదలో ఉన్నోళ్లకు అండగా నిలబడాలనుకుంటున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కి ఏపిలో యువగళం పాదయాత్ర చేపట్టి నుంచి అధికార పార్టీ బెదిరింపులు, హెచ్చరికలు, అంతకుమించిన అవరోధాలు ఎదురవుతున్నా అయితే యువనేత లోకేష్ ఇవేమీ లెక్కచేయడం లేదు. జనం ఎక్కడ ఆపద, హానీలో ఉన్నా అక్కడికి వెళ్లి కష్టా కన్నీళ్లు తుడిచి భరోసా ఇచ్చేందుకు ప్రయత్నిస్తూ వైసిపి ఆరాచకాలను ప్రజలకు వివరిస్తూ సైకో పాలన పోవాలి..సైకిల్ రావాలనే సంకల్పంతో చేపట్టిన యాత్ర యువగళం పాదయాత్ర. బాధితులకు పరామర్శ, భరోసా విషయంలో వెనక్కి తగ్గేదేలేదన్నట్టు లోకేష్ పాదయాత్రలో ముందుకెళ్లుతున్నారు."

ఎమ్మిగనూరు, ఏ ప్రిల్ 28 ప్రభాతవార్త: యువగళం పేరిట పాదయాత్ర చేస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌కు ఎమ్మిగనూరు నియోజక వర్గంలో ఘన స్వాగతం లభించింది. మంత్రాలయం నియోజక వర్గం దాటి ఇబ్రాహీంపురం నుంచి ఎమ్మిగనూరు నియోజక వర్గంలోకి నారా లోకేశ్ అడుగు పెట్టాడు. దీంతో ఎమ్మిగనూరు మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బివి.జయనాగేశ్వర రెడ్డి అపూర్వస్వాగతం పలికారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు వేల సంఖ్యలో తరలిరావడంతో రహదారి జనసంద్రంగా మారింది. నారా లోకేశ్ రాకకోసం టిడిపి శ్రేణులు మండుటెండను లెక్కచేయకుండా రహదారిపై ప్రజలు వేచి చూశారు. యువ నేత రాగానే పూలవర్షం కురిపించారు. బాణసంచా పేల్చుతూ, డప్పు వాయిద్యాలతో హోరెత్తించారు. వేలాదిగా తరలివచ్చిన జనం నారా లోకేశ్ ను చూడగానే కేరింతలు కొడుతూ, విజయసంకేతాలు చూపిస్తూ నినాదాలు చేశారు. నారా లోకేశ్ పార్టీ శ్రేణులను ఉత్సాహపరుస్తూ ఆయన ముందుకు సాగారు. నారా లోకేశ్ యువగళం పాదయాత్ర ప్రతీచోటా సక్సెస్ అవుతుండటంతో అధికార పార్టీ నాయకుల్లో భయం మొదలైందని మాజీ ఎమ్మెల్యే బివి.జయనాగేశ్వర రెడ్డి ఆరోపించారు. నారా లోకేశ్ పాదయాత్రతో అవినీతి ఎమ్మెల్యేల గుండెల్లో రైళ్లు పరుగెత్తుతున్నాయన్నారు. పాదయాత్రలో తన వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరినీ లోకేశ్ ఆప్యాయంగా పలకరిస్తూ..వారి సమస్యలను వింటూ..భరోసా ఇస్తూ ముందుకు సాగారు. అదేవిధంగా అకాల వర్షంతో నష్టపోయిన మిరప రైతులను పరామర్శించారు. రైతులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 30వ తేదిన ఎమ్మిగనూరు వీవర్స్ కాలనీ క్రీడా మైదానంలో బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు మాజీ ఎమ్మెల్యే బివి.జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. కావున ఈ సభను టిడిపి నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రోడ్డు దాటుతుండగా.. బస్సు డీకొని దంపతులు మృతి

పాణ్యం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త: స్థానిక డొంగు రస్తా సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులు దుర్మరణం చెందారు. పోలీసుల వివరాల మేరకు ప్రొద్దుటూరుకు చెందిన దంపతులు బరిగెల వెంకటేష్, ప్రమీల దంపతులు ప్రొద్దుటూరు నుంచి పాణ్యం గ్రామానికి వచ్చారు. భర్తను తాగుడు మాన్పించేందుకు భార్య స్థానిక చెంచు కాలనీలోని సుంకులమ్మ గుడికి తీసుకువచ్చింది. గుడిదగ్గర ప్రమాణం తీసుకొని తిరిగి ప్రయాణమయ్యారు.అయితే ప్రమాదవశాత్తు రోడ్డు దాటుతుండగా ఆర్టీసి బస్సు వచ్చి వేగంగా ఢీకొనడంతో దంపతులు అక్కడికక్కడే మృతిచెందారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం పోస్టుమార్టం తరలించారు.

విద్యార్థినీలను అభినందించిన ఎమ్మెల్యే

ఆదోనిటౌన్, ఏప్రిల్28, ప్రభాతవార్త ; పట్టణంలోని అక్షరశ్రీ కళాశాలలో స్టేట్‌లో ఫస్ట్ ర్యాంకు సాధించిన విద్యార్థినిని ఉమ్మిసిఫా(990/1000), మూడో ర్యాంకు సాధించిన షన్వాజ్ (464/470)లను ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అభినందించారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో విద్యార్థినికి ఎమ్మెల్యే స్వీటు తినిపించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదోని పట్టణంలో స్టేట్‌లెవెల్‌లో ఫస్ట్, థర్డ్ ర్యాంకులు సాధించడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల నిర్వాహకులు సుధాకర్‌రెడ్డి, మేఘనాథ్‌రెడ్డి, విద్యార్థినీల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ పేపర్ లీక్..!

- : పరువు కోసం కమిటీలతో మూసిపెడుతున్న వర్సిటీ
- : కమిటీ పేరుతో మూసి పెడుతున్న హెల్త్ వర్సిటీ
- : అనాటమీ పేపర్-I, పేపర్-2 పేపర్లు లీక్
- : అబ్జర్వర్ చక్రపాణి ఫోటోలు తీసి బయటకు పంపించిన వైనం

2లో

రాష్ట్రంలోని వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీ నిర్వహించిన ఎంబీబీఎస్ సప్లమెంటరీ ఎగ్జామ్స్‌లో రెండు పరీక్షల పేపర్లు లీక్ అయ్యాయి. అవునని ఒప్పుకుంటే పరువు పోతుందన్న భావనతో విచారణ కమిటీని వేసి సర్దుబాటు చేసే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఈ విషయంపై కొందరు విద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. లీకేజీతో పరీక్షలు కొందరు రాస్తే... కష్టపడి చదువుకున్న విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని చెప్తున్నారు. ఈ విషయాన్ని హెల్త్ వర్సిటీ విచారణ కమిటీని వేసి విషయం బయటకు రాకుండా సర్దుబాటు చేసే ప్రయత్నం చేసింది. ఈ విషయానికి సంబంధించి పూర్వపరాల్లోకి రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 25వ తేదీ నుంచి ఎంబిబిఎస్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభమయ్యాయి. అందులో 25వ తేదీ అనాటమీ పేపర్-I పరీక్ష జరగగా, 27వ తేదీ అనాటమీ పేపర్-2 పరీక్ష నిర్వహించారు. రెండు ప్రైవేటు కళాశాలలతో పాటు కర్నూలు మెడికల్ కళాశాలకు సంబంధించి కర్నూలు నగరంలో ఎగ్జామినేషన్ సెంటర్ ఇచ్చారు. దీంతో 135 మంది విద్యార్థులు ఇక్కడ పరీక్ష రాస్తున్నారు. పరీక్షలకు ఇన్విజిలేటర్ గా వచ్చిన డా.చక్రపాణి పేపర్లు లీక్ చేశారు. 25వ తేదీ ఇన్విజిలేటర్‌గా వెళ్లిన ఆయన తన మొబైల్ ఫోన్లో ప్రశ్నపత్రాన్ని ఫోటో తీసుకున్నాడు. ఆ ఫోటోను ఆన్లైన్లో పంపించాడా..? లేక బ్లూటూత్, స్క్రీన్ షాట్‌ల ద్వారా ఆఫ్‌లైన్ లో పంపించాడా..? తెలియదు మొత్తానికి అనాటమీ పేపర్ వన్ బిగ్విజయంగా బయటకు వెళ్ళిపోయింది. అదే పరిస్థితి 27వ తేదీ అనాటమీ పేపర్-2 పరీక్ష రోజున కూడా జరిగింది. అప్పుడు దొరికిపోయాడు.

కర్నూలు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త : అతను సెల్ఫోన్‌తో ఎగ్జామ్ హాల్లోకి వెళ్లే ముందు డిపాజిట్ చేయకుండా ఎగ్జాం ప్రారంభమైన తర్వాత కొది సేపటికి వచ్చి సెల్ఫోన్ డిపాజిట్ చేసే ప్రయత్నం చేశాడు. దీంతో అక్కడి సూపర్వైజర్లు ఆయన ఫోన్ తీసుకొని చెక్ చేశారు. అందులో అనాటమీ పేపర్-1, పేపర్-2 పరీక్ష పేపర్ల ఫోటోలు ఉన్నాయి. విషయం తెలుసుకున్న ప్రిన్సిపల్, అబ్జర్వర్ అక్కడికి చేరుకొని మొబైల్ ఫోన్ను తీసేసుకుని సదరు డాక్టర్ చక్రపాణిని పంపించి వేశారు. అనంతరం విషయం హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్‌తో పాటు ఇతర అధికారులకు తెలిపారు. అయితే విషయం బయటకు రాకుండా 27వ తేదీ మూసేశారు. అయితే విషయం మీడియాకు తెలిసిపోయింది. దీంతో గురువారం మీడియా ప్రతినిధులు కర్నూలు మెడికల్ కళాశాలకు చేరుకున్నారు అధికారులు వారినొ లోపలికి అనుమతించలేదు. చివరకు కొందరు విలేకరులు ప్రిన్సిపల్ రూమ్ లోకి దూసుకువెళ్ళగా స్పందించిన చిన్న పాటి ప్రెస్ మీట్ నిర్వహించారు. పేపర్ లీక్ అయిందన్న విషయం పై వారు స్పష్టత ఇవ్వలేదు... కానీ ఎగ్జామ్ సెంటర్లో డ్యూటీ చేసిన చక్రపాణి అందరితోపాటు పరీక్ష హాల్లోకి వెళ్లే ముందు సెల్ఫోన్ ..

ప్రభుత్వాధికారుల పనితీరు బాగుంటేనే....

ప్రభుత్వ పాలన బాగుటుంది

- ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి విసిలో కలెక్టర్లకు అదేశాలు

నంద్యాల, ఏప్రిల్ 28, ప్రభాతవార్త: ప్రభుత్వ అధికారుల పనితీరు బాగుంటేనే ప్రభుత్వ పాలన కూడ సంతృప్తిస్థాయిలో సాగు తుందని నాణ్యమైన సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని జిల్లా కలెక్టర్లును, జేసిలను అదేశించారు. శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి విడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. మే నెల 9వ తేది రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతోప్రారంభిస్తున్న జగనన్నకు చెబుదాం అనే కార్య క్రమం విజయవంతం చేయాలని సూచించారు. నవరత్నాల పథకంలో భాగంగా అన్ని పథకాల అంశాలపై సమీక్షించి దిశ నిర్దేశం చేశారు. కలెక్టరేట్‌లోని విసి హాల్ నుంచి జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, జేసి టి నిశాంతిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సంతృప్తి చెందేస్థాయిలో సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్లకు సూచించారు. స్పందన ఫిర్యాదులో రెవిన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయితీరాజ్‌కు చెందిన దరఖాస్తులు ఎక్కువగా వస్తున్నాయని వాటిపై

ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని అదేశించారు. స్పందన గ్రీవెన్స్‌ను మరింత నాణ్యమైన పరిష్కారం అందేలా చూడాలని మొక్కుబడి రీతిలో సమస్యలు పరిష్కరించడం సరికాదన్నారు. జూన్ 10 లోగ నాడు నేడు పనులను పూర్తిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇంచార్జీ డిఆర్వో కామేశ్వర్‌రావు, అన్నిశాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

బడి బయట 1233 పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి

-జూన్ 10 లోగ నాడు నేడు పనులు పూర్తిచేయాలి : జిల్లా కలెక్టరు

నంద్యాల విద్య, ఏప్రిల్ 28, ప్రభాతవార్త: మనబడి నాడు నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలల్లో గుర్తించి మంజూరు చేసిన 8 రకాల పనులు జూన్ 10 లోపల పూర్తిచేయాలని ఎంఇఓలను, ఎపీఎంలను, డిఇఓలను జిల్లాకలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని నాడు నేడు పనులపై సమీక్ష నిర్వహించారు.డిఇఓ అనురాధ డిఆర్‌డిఏ పిడి శ్రీదర్‌రెడ్డి, పరిశ్రమల జిల్లా మేనేజర్ శ్రీనివాసయాదవ్, పంచాయితీరాజ్ ఎస్ఈ రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ నాడు నేడు పనులు వేగవంతం చేయాలని చిన్నా, పెద్ద మరమ్మత్తులు, కిచెన్ షెడ్డులు, టాయిలెట్లు, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లతో విద్యుదీకరణ, ఫర్నిచర్ తదితర సౌకర్యాలుపూర్తిచేయాలన్నారు. మధ్యాహ్నభోజన పథకంలో ప్రభుత్వ మెను తప్పక పాటించాలని నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలు విద్యార్థులకు వడ్డించాలన్నారు. బడిబయట ఉన్న 1233 మంది పిల్లలను మండలాల వారిగా గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలో చేపట్టిన పనుల ప్రగతిపై మానిటరింగ్ మెకానిజమ్‌ను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టరు డిఇఓను అదేశించారు. సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలే..అవినీతికి అడ్డా..!

- రెండు కీలక శాఖల్లో పెరుగుతున్న అవినీతి
- లంచమిస్తేనే పనులు.. లేదంటే కొర్రీలు
- రెవిన్యూ,మునిసిపల్ శాఖల్లో ఒక్కోపనికి ఒక్కోరేటు.?
- ఆ ఇద్దరు అధికారులపై ఏసిబి నిఘా.!

ఎమ్మిగనూరు, ఏ ప్రిల్ 28 ప్రభాతవార్త: ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి జాడ్యం రోజు రోజుకు పెరిగిపోతుంది. బాధ్యతాయుతమైన ఉద్యోగం చేస్తున్నది ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకే అన్న విషయాన్ని కొంతమంది అధికారులు మరిచిపోతున్నారు. ఎమ్మిగనూరులో పలు ముఖ్య శాఖల్లో అవినీతి వేళ్లూనుకుని పోయింది. డబ్బులు ఇవ్వనిదే పనులు కావడం లేదు. ఏ శాఖలో చూసినా లంచం ఇవ్వనిదే ఫైలు కదలడం లేదు. ధైర్యం చేసి అవినీతి నిరోధక శాఖాధికారులకు ఫీర్యాదు చేస్తే తప్ప అవినీతి పనులు చట్టానికి చిక్కడం లేదు. అవినీతికి పాల్పడిన కింది స్థాయి ఉద్యోగులపై చర్యలు తీసుకోవాల్సిన ఉన్నతాధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అవినీతిపరుల ఆటను కట్టించాలని ప్రజలు కోరుతున్నారు. పరిపాలనను ప్రజలకు చేరువ ఏసేందుకు ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఆశించిన రీతిలో సత్ఫలితాలివ్వడం లేదు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత అవినీతి పరుల ఆటకట్టించేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ను కూడ ఏర్పాటు చేసినా అవినీతి పరుల తీరులో ఎటువంటి మార్పు రాలేదు. ఏ శాఖ చూసినా ఏమున్నది గర్వకారణం అన్న చందంగా లంచం ఇవ్వనిదే ఫైలు కదలడం లేదు. ఎమ్మిగనూరులో రెవిన్యూ, మునిసిపాలిటీలో జరుగుతున్న అవినీతి గురించి కొత్తగా చెప్పనక్కర్లేదు అంటున్నారు ప్రజలు. ప్రభుత్వం చేపట్టిన భూ ప్రక్షాళన కార్యక్రమం రెవినూ య శాఖ అధికారులకు, సిబ్బందికి కాసులు కురిపిస్తుందనే విమర్శలు ఉన్నాయి. ఎమ్మిగనూరు నియోజక వర్గంలో దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని అనేక భూ వివాదాలను రెవిన్యూ మార్గంగా భావిస్తున్న అధికారులు చేతులు తడిపితేనే పనులకు సై అంటున్నారనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. భూ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఉన్నతాధికారులు చేస్తున్న ఆదేశాలు కింది స్థాయి అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. అర్హులైన ప్రతి రైతులకు పాస్ పుస్తకాలు జారీ చేయాలని ఓ వైపు ప్రభుత్వం ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇస్తున్నప్పటికీ..ఎమ్మిగనూరులో సమస్య జఠితం పేరుతో కాసులు కాజేస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. భూ ప్రక్షాళన, పాసు పుస్తకాల పంపిణీ సంధర్భంగా రెవిన్యూ శాఖలో అధికారులు ఈ రెండేళ్లలో దండిగానే సంపాదించారనే విమర్శలు ఉన్నాయి.

– కంపు కొడుతున్న మునిసిపాలిటీ.!

ఎమ్మిగనూరు మునిసిపల్ కార్యాలయంలో ఓ అధికారి పక్కా..కమర్షియల్ మారుపేరుగా మారాడు. ప్రతి విభాగంలోని కిందిస్థాయి అధికారులతో చర్చించి పైసలివ్వందే ఏ పని జరగదని దండా సాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏ ఫైల్ కదలాలన్నా అటు అధికార పార్టీ నాయకులైనా,

• వివరాలు 2లో

"ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకంగా కార్యకలాపాలు నిర్వహించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుంటే.. ప్రభుత్వ శాఖల్లో మాత్రం అవినీతి, లంచం పెట్రేగిపోతోంది. డబ్బులిస్తే గాని పనులు కాని పరిస్థితి నెలకొంది. రెవిన్యూ, పుర పాలక ఇలా ఆయా శాఖలో అవినీతి నేడు సర్వసాధారణంగా మారింది. ప్రతి ఫైలుకు ఓ రేటు నిర్ణయించి ముక్కు పిండి వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అవినీతి, అక్రమాలకు పాల్పడే అధికారులు, ఉద్యోగులపై అవినీతి నిరోధకశాఖ అధికారులు జిల్లాలో నిరంతరం దాడులు చేస్తున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు మారడం లేదు."

వివేకానందరెడ్డి హత్య జగన్నాటకం

- డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి



బేతంచెర్ల,ఏప్రిల్28,ప్రభాతవార్త: రాజకీయంగా అడ్డు వస్తాడని మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డిని హతమార్చి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాటకమడుతున్నాడని డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు.శుక్రవారం పట్టణంలో టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి,తిరుమలేష్ చౌదరిల ఆధ్వర్యంలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రకంపనలు సృష్టిస్తున్న వైఎస్ వివేకానందరెడ్డి హత్య జగన్‌మోహన్‌రెడ్డి కన్నుసన్నల్లోనే జరిగిందని ఇది జగమేరిగిన సత్యమని అన్నారు.రాజకీయంగా అడ్డు వస్తాడని ముందుగానే ఊహించి పక్కా ప్లాన్ ప్రకారం హత్య చేయడం జరిగిందన్నారు. హత్య జరిగిన నాటి నుండి జగన్‌మోహన్‌రెడ్డి నాటకానికి తెరలేపి కేసును తప్పుదోవ పట్టిస్తున్నాడని ఆయన అన్నారు.తమ్ముడు ఎంపి అవినాశ్‌రెడ్డిని కాపాడుకోవడం కోసం జగన్‌మోహన్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీ కళ్ల మీద పడి ప్రాధేయపడడం రాష్ట్ర ప్రజలందరికి తెలుసునని సుబ్బారెడ్డి అన్నారు.ఇటువంటి సైకో ముఖ్యమంత్రిని ఇంటికి పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ప్రజలను కోరారు.ఇక వైకాపా నాయకులకు ధైర్యంలేకే వలంటీర్ల చేత మన నమ్మకం నువ్వే జగనన్న అనే పోస్టర్లను ఇంటింటికి అతికించడం జరుగుతుందన్నారు. త్వరలోనే ప్రజలే స్వచ్ఛందంగా జగన్‌మోహన్‌రెడ్డి మన రాష్ట్రానికి పట్టిన ఖర్మ అని పోస్టర్లను అతికించే సమయం దగ్గర పడిందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు.ఇలాంటి పార్టీకి సాధారణ ఎన్నికలు బుద్ధి చెప్పాలని ఆయన ప్రజలను కోరారు.క్లస్టర్ ఇన్‌చార్జ్ బుగ్గానిపల్లె రమేష్, నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షులు ఎర్రమల్ల నాయుడు,మాజీ ఎంపిటిసి జాకీరుల్లాబేగ్,రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి రవీంద్రనాయక్,పట్టణ బీసీసెల్ అధ్యక్షులు టైలర్ రాముడు,ఆవుల రామ కృష్ణ,డోన్ నియోజకవర్గ వాణిజ్య కమిటీ అధ్యక్షులు బీమారెడ్డి, కార్యదర్శి కొట్టాల మహేష్,కౌన్సిలర్ రామాంజనేయులు,రామ్మూర్తి,నంద్యాల మధు, మద్దిలేటిరెడ్డి, యోగేందర్ బాబు,మండల బీసీసెల్ అధ్యక్షులు చంద్ర,ఎస్సీ సెల్ అధ్యక్షులు రాముడు, సెటిల్‌మెంట్ శెట్టి,చింతకాయల విజయ్,అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

వేలం పాటలు నిర్వహించిన అధికారులు

కౌతాళం, ఏప్రిల్28, ప్రభాతవార్త ; మండలంలోని ఉరుకుంద దేవస్థానంలో ఆన్‌లైన్ టెండర్లు, బహిరంగ వేలం పాటలను ఉరుకుంద ఈరన్నస్వామి దేవస్థాన ఈఓ ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. వేలం పాటలో ఆలయ చైర్మన్ నాగరాజుగౌడ్ గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ నాగార్జునరెడ్డి, దేవస్థానం సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. ఇందులో ఆన్‌లైన్ టెండర్లు, బహిరంగ వేళం, సీల్డ్ టెండర్లు నిర్వహించగా, ప్రింటింగ్‌కు సంబంధించి ఇద్దరు సీల్డ్ టెండర్లు వేసుకున్నారు. శుభలేక కార్డు, గురు బృందావన్ గ్రాఫిక్స్ (తక్కువ కోడ్ వేసి దక్కించుకున్నారు), వంట చెరుకు సరఫరా చేసేందుకు ఇద్దరు టెండర్లు వేసుకోగా, ఇందులో కె.రామాచారి రూ.6500కే తక్కువకు కోడ్ వేసి దక్కించుకున్నారు. కె.మనోహర్ రూ.6800కు పాడారు. సెల్‌ఫోన్‌లు, లగేజీలు కోసం ఇద్దరు టెండర్ వేయగా, పి.లక్ష్మి రూ.4,59,410 (ఎక్కువ కోడ్ వేసి దక్కించుకున్నారు.), ప్రశాంత్‌రెడ్డి రూ.4,21,000 పాడారు. క్లాతింగ్ మెటీరియల్స్ కోసం నలుగురు టెండర్ వేసుకోగా, నాగార్జున, శశిలక్ష్మి, అపూర్వ శారీస్, సుస్మిత శారీస్‌లు టెండర్‌లో పాల్గొన్నారు. పూలు మరియు పూలదండలు సరఫరా కోసం ముగ్గురు టెండర్ వేసుకున్నారు. ఇందులో జి.శేఖర్ రూ.2820, జి.రుషప్ప రూ.2605, టి.రాఘవేంద్ర రూ.1550(తక్కువ కోడ్ వేసి దక్కించుకున్నారు), అన్నదానము, కూరగాయలు సరఫరా కోసం ముగ్గురు టెండర్‌లో పాల్గొనగా, టి.తాయన్న, జె.వన్నప్ప(తక్కువ కోడ్ వేసి దక్కించుకున్నారు), కె.విశ్వనాథ్‌లో టెండర్ వేశారు. యం.కె.సోయా ప్రొటీన్ ఫార్ములాస్, దేవస్థాన గోశాలకు విచ్చేసిన భక్తులకు వరిగడ్డి, పచ్చిగడ్డి, బెల్లం సరఫరా చేసేందుకు ఇద్దరు టెండర్‌లు వేసుకోగా, జె.నరసింహా రూ.28500, జె.ఈరమ్మ రూ.35100 (ఎక్కువ కోడ్ వేసి దక్కించుకున్నారు.) అలాగే దేవస్థానం యొక్క భూములను ఒక సంవత్సరం కాలానికి కె.నరసన్న 1.58 విస్తీర్ణం రూ.5200, కె.రామన్నగౌడ్ 2.67 విస్తీం రూ.23 వేలు, చాకలి ఉసేని 1.13 విస్తీర ం రూ.3500కు టెండర్లు వేశారు.

ఎంబీబీఎస్ పేపర్ లీక్..!

(మొదటి పేజీ తరువాయి) : డిపాజిట్ చేయలేదని, ఆయన సెల్ ఫోన్‌ను పరిశీలించగా అందులో అనాటమీ పేపం-1, పేపర్-2 ఫోటోలు ఉన్నాయని చెప్పారు. ఈ విషయంపై హెల్త్ యూనివర్సిటీ అధికారులకు తెలియజేయగా వారు ఒక కమిటీ వేశారని, కమిటీ విచారణ జరుపుతుందని విచారణ నివేదిక వచ్చిన తర్వాత వివరాలు వెల్లడిస్తామని వైస్ ప్రిన్సిపల్ సాయి సుధీర్ మీడియాకు వివరణ ఇచ్చారు. కాగా ఎగ్జామినేషన్ సెంటర్లో ఫోటో తీసిన ఫోటో ఆధారంగా పరీక్ష సమయంలోనే జవాబులు విద్యార్థులకు చేరిపోయి ఉంటాయని దాంతో కాపీయింగ్ చేసి ఉండవచ్చునని విద్యార్థులు అనుమానిస్తున్నారు. వర్సిటీ అధికారులు ప్రతిష్టకు పోకుండా వాస్తవాలను దృష్టిలో ఉంచుకొని సదరు పరీక్షలు రెండు మళ్లీ నిర్వహించాలని కొందరు విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

ప్రభుత్వ కార్యాలయాలే..అవినీతికి అడ్డా..!

(మొదటి పేజీ తరువాయి) : ఇటు కార్యాల ఉద్యోగులు ఎవరైతే నాకేంటని నిస్సగ్గుగా డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. వసూళ్ల కోసం సొంత వ్యక్తులను ఏర్పాటు చేసుకొని దందా కొనసాగిస్తున్నాడనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మిగనూరు మునిసిపల్ కార్యాలయానికి వచ్చిన అనతికాలంలోనే దాదాపు కోటికి పైగా రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి వసూళ్లు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఎమ్మిగనూరులో పుట్టగొడుగుల్లా అక్రమ వెంచర్లు పుట్టుకొస్తున్నా ఆ అధికారి మాత్రం అటువైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మిగనూరు పట్టణంతో పాటు పట్టణ శివారులో మీరు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలా.? మీరు కొనుగోలు చేసిన పొలాలకు నాలా కట్టకుండా, ప్లాన్ అప్రూవల్స్ లేకుండా.. విక్రయించుకునేందుకు మేము సహకరిస్తాం..మీ అక్రమ వెంచర్ల వైపు కన్నెత్తి చూడకుండ ఉండాలా.?మీరు చేయాల్సిందల్లా ఒకటే..ఎకరాకు లక్షలు చొప్పున మాకు కప్పం కడితే చాలు..మీకు ఎటువంటి అభ్యంతరాలు ఉండవు..అంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు వత్తాసు పలుకుతూ ఎమ్మిగనూరు పట్టణంలో ఇద్దరు ప్రధాన ప్రభుత్వ అధికారులు ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం. ముడుపులు ఇవ్వకుండా వ్యాపారం చేసే వారికి చుక్కలు కనిపిస్తాయి. ఎవరైనా రియల్ ఎస్టేట్ వెంచర్ వేస్తే ఆ రెండు శాఖల సిబ్బంది వాలిపోతారు. మాట వింటే సరి..లేదంటే ఆయా నిబంధనలు, అనుమతుల పేరుతో నరకం చూపిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ఎమ్మిగనూరులో రెవిన్యూ, మునిసిపాలిటీలో అవినీతికి పాల్పడుతున్న ఇద్దరు అధికారులపై అవినీతి నిరోధక శాఖాధికారులు నిఘా ఉంచినట్లు సమాచారం.

వైఎస్సార్ క్రాంతి పథకం సిబ్బందికి లోగో యాప్ పై శిక్షణ

బనగానపల్లె,ఏప్రిల్28,ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని పొదుపు భవనం నందు నియోజకవర్గం పరిధిలోని వైఎస్సార్ క్రాంతిపథకం సిబ్బందికి ఈనెల 27వ తేది నుండి 29వ తేది వరకు లోగో యాప్ పై వెలుగు జిల్లా అధికారి దానం ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నట్లు వెలుగు కార్యాలయ సిబ్బంది శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా వెలుగు అధికారి మాట్లాడుతూ ఈ యాప్ ముఖ్య ఉద్దేశ్యం పొదుపు సంఘాల్లోని మహిళల సమాచారం,ఆర్థికపరమైన విషయాలన్ని ప్రతినెల యాప్ నందు అప్‌లోడ్ చేయాలని ఏపీఎలకు సూచించారు.అలాగే సంఘాల సభ్ యల యొక్క సమాచారం ఎక్కడి నుంచైనా కనుక్కోవడానికి ఈజీగా ఉంటుందని ఎప్పటికప్పుడు కుటుంబం యొక్క ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది అని అంచనా వేయడానికి ఈ యాప్ ఉపయోగపడుతుందన్నారు.ఈ యాప్ పూర్తిగా కేంద్ర ప్రభుత్వం పర్యవేక్షణ చేపడుతుందని అందులో భాగంగానే మొట్టమొదటిసారిగా వైఎస్సార్ క్రాంతి పథకం సిబ్బందికి ఈ లోగో యాప్ మీద శిక్షణ మూడు రోజులు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ తరువాత గ్రామస్థాయిలో బుక్‌కీపర్స్‌కు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి ప్రతినెల సంఘంలోని సభ్యుల యొక్క ఆర్థిక పరిస్థితులను యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో డోన్ మరియు బనగానపల్లె నియోజకవర్గాలోని ఏపీఎంలు,సీసీలు పాల్గొన్నారు.

ఫ్లోరైడ్ బాధితులకు వీల్‌ఛైర్ల అందజేత

బేతంచెర్ల,ఏప్రిల్28,ప్రభాతవార్త: మండల పరిధిలోని రహిమాన్‌పురం,పెండేకల్ గ్రామాల్లో ఫ్లోరైడ్ బారిన పడి వికలాంగులుగా మారినా ఇద్దరికి రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వీల్‌ఛైర్లు అందజేసినట్లు రెడ్‌క్రాస్ నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యుడు డాక్టర్ నాగసురేంద్ర శుక్రవారం తెలిపారు.రహిమాన్‌పురం గ్రామానికి చెందిన సోమేశ్వరమ్మ,పెండేకల్ గ్రామానికి చెందిన ఎర్రమల్ల పొట్టలన్నలకు రూ.5వేలు విలువైన ఒక్కొ వీల్‌ఛైర్లను నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి,ఆర్ఎస్ రంగాపురం ప్రాథమిక వైద్యశాల వైద్యురాలు శాంతి,ఫ్లోరైడ్ నివారణ అధికారి సుధాకర్‌లతో కలిసి బాధితులకు వీల్‌ఛైర్లు అందించినట్లు నాగసురేంద్ర తెలిపారు.అనంతరం ఫ్లోరైడ్ వ్యాధి పట్ల ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి అనే వాటి పై విద్యార్థులకు,ఆయా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు,వైద్యసిబ్బంది,ఆయా గ్రామాల ప్రముఖులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలను సాధించి మంత్రికి బహుమతిగా ఇవ్వాలి

బేతంచెర్ల,ఏప్రిల్28,ప్రభాతవార్త: రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా విద్యా సంస్థలను సాధించి ఉజ్వల భవిష్యత్తు కోసం కృషిచేస్తున్న రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి పాలిసెట్ ప్రవేశపరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించి బహుమతిగా ఇవ్వాలని ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి,వైకాపా సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి,వైకాపా మైనార్టీ నాయకుడు ముర్తుజావలిలు హితవు పలికారు.శుక్రవారం స్థానిక శేషారెడ్డి హైస్కూల్‌లో నిర్వహిస్తున్న ఉచిత పాలిసెట్ కోచింగ్ పొందుతున్న విద్యార్థులకు ప్రిన్సిపాల్ రాజేష్ ఆధ్వర్యంలో వారు ఉచిత స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.33కోట్లతో పాలిటెక్నిక్ కాలేజిని ప్రత్యేక చొరవ తీసుకుని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మంజూరు చేయడం జరిగిందని వారన్నారు.భవనం పూర్తయిన తరువాత కళాశాల నిర్వహణ చేపట్టడం జరుగుతుందని అయితే అందుకు భిన్నంగా మండలంలోని విద్యార్థులు తొందరగా ఉన్నత చదువులను అభ్యసించాలనే ఉద్దేశ్యంతో శేషారెడ్డి హైస్కూల్‌లో 2023-24 విద్యా సంవత్సరానికి పాలిటెక్నిక్ కోర్సుల తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు.అలాగే పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశం పొందేందుకు విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకూడదనే ఉద్దేశ్యంతో ప్రత్యేకంగా ఉచిత కోచింగ్ క్లాస్‌లు అనుభవజ్ఞులైన అధ్యాపకులచే నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనితోపాటు ప్రవేశపరీక్షలో అత్యుత్తమ ర్యాంక్‌లు సాధించేందుకు ఉచిత స్టడీ మెటీరియల్‌ను అందించడం జరుగుతుందని వారన్నారు.వీటన్నింటిని సద్వినియోగం చేసుకుని మే 10వ తేదిన జరిగే ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమమైన ర్యాంక్‌లు సాధించి మంత్రికి బహుమతిగా ఇవ్వాలని వారు విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రంగస్వామి,వైకాపా నాయకులు,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

వరదకాలువ నిర్మించాలి

కౌతాళం, ఏప్రిల్28, ప్రభాతవార్త ; మ్యాళిగనూరు వద్ద తుంగభద్ర నదిపై వరదకాలువను నిర్మించాలని, రైతు భరోసా కేంద్రంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు సరఫరా చేయాలని రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.మల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కౌతాళంలో రైతుసంఘం మండల కమిటీ సమావేశాన్ని హనుమంతు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.మల్లయ్య మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎరువుల ధరలు పెరగడం, కల్తీ విత్తనాలు, కల్తీ ఎరువులు అధికమయ్యాయన్నారు. రైతులను దివాళా తీయాలనే ఉద్దేశ్యంతో వ్యవసాయ చట్టాలను తీసుకురావడం, దీనికి వ్యతిరేకంగా రైతులందరూ ఐక్యమై 13 నెలలు పోరాటం చేసి బీజేపీ ప్రభుత్వం మెడలు వంచి సాధించుకోవడం జరిగిందన్నారు. మండలంలో ప్రతి సంవత్సరం రైతు అతివృష్ట వల్ల అనావృష్టి వల్ల పూర్తిగా నష్టపోతున్నాడన్నారు. రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవడంలో విఫలమయ్యాయన్నారు. కరువు, వలసలు, అనావృష్టి, అతివృష్టి నుంచి రైతులను రక్షించడానికి తుంగభద్ర నదిపై వరద కాలువ నిర్మిస్తే మండలం అభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని వరదకాలువను నిర్మించాలన్నారు. ఈ సమావేశంలో రైతుసంఘం మండల కార్యదర్శి మేలిగిరి ఈరనన , రైతుసంఘం మండల నాయకులు హనుమంతు, వన్నూరప్ప, రామాంజనేయులు, నాగరాజు, కృష్ణ, చూడి ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

స్క్రూడ్రైవర్‌తో భార్యభర్తలపై దాడి

నంద్యాల క్రైం, ఏప్రిల్ 28, ప్రభాతవార్తః నంద్యాల మండలం పొన్నాపురం కాలనీలో శుక్రవారం బోజరాజు మల్లిశ్వరీ అనే దంపతులపై స్క్రూడ్రైవర్‌తో దాడిచేయగా బోజురాజుకు తీవ్రగాయాలయ్యాయి. వీరిని నంద్యాల ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. బోజరాజు అక్క బావలు తరుచు ఘర్షణపడేవారు. రెండు సెంట్ల ఇంటిస్థలం కోసం అక్క బంధువులు ఘర్షణ పడేవారు కొన్ని రోజుల పాటు పుటి ంట్లో ఉందురండని అక్కను ఇంటికి పిలిచుకోచ్చారు. ఇరువురికి మనస్పర్థలు ఉండి ఘర్షణలు పడేవారు. బోజరాజు ఇంట్లో ఉండగా వారి బావ స్క్రూడ్రైవ్‌తో పొడచడం జరిగింది. ఆసుపత్రి అవుట్‌పోస్టు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రూ.20 లక్షలతో వార్డుల్లో సిసి రోడ్లు, కల్వర్టులు

నంద్యాల, ఏప్రిల్ 28, ప్రభాతవార్తః నంద్యాలపట్టణంలో ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తున్నారని ప్రజల అవసరాలను తీరుస్తు ప్రజాభిమానాన్ని చురగొన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అధ్వర్యంలో నంద్యాల పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని మున్సిఎల్‌చైర్మన్‌మాబున్నిసా పేర్కొన్నారు. పట్టణంలోని 4వ వార్డులో కౌన్సిలర్ తబ్రేజ్ ఆధ్వర్యంలో రూ.20 లక్షలతో సిసి రోడ్లు, కల్వర్టులు, కాల్వలు వేయడానికి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కౌన్సిలర్ తబ్రేజ్ సయ్యద్‌లు 4వ వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిత్యం అభివృద్ధి పనులుచేస్తున్నారని పేర్కొన్నారు. కాలికాంబగుడి వద్ద రూ.20 లక్షలతో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. కార్యక్రమంలో డిఇ మధుకుమార్, సచివాలయ సిబ్బంది వైయస్‌సిపి కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

మద్యం కేసులో పట్టుబడిన వాహనాలకు వేలం

– ప్రభుత్వానికి రూ.3,78,780 ఆదాయం

ఆదోనిటౌన్, ఏప్రిల్28, ప్రభాతవార్త ; మద్యం కేసులో పట్టుబడిన వాహనాలకు ఆదోని సెబ్ స్టేషన్‌లో శుక్రవారం నిర్వహించిన వేలం పాటల్లో రూ.3,78,780 ఆదాయం ప్రభుత్వానికి వచ్చినట్లు సెబ్ సీఐ హరికృష్ణ తెలిపారు. నంద్యాల ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో మొత్తం 28 వాహనాలకు వేలం పాటలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో 25 వాహనాలను పాటదారులు దక్కించుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.2,59,000 కాగా, రూ.3,21,000 జీఎస్టీ రూపంలో మరో రూ.57,780 మొత్తం రూ.3,78,780 ఆదాయం వచ్చినట్లు చెప్పారు.

గ్రామ సంరక్షకులు మహిళా పోలీసులే

–మహిళా సంరక్షణ కార్యదర్శితో ఎస్పీ సమీక్ష సమావేశం

నంద్యాల క్రైం, ఏప్రిల్ 28, ప్రభాతవార్తః మహిళా సంరక్షణ కార్యదర్శులతో శు క్రవారం నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులతో మీకుకేటాయించిన గ్రామాల్లో నేరాలకు సంబంధించి రివ్యూమీటింగ్‌లో ప్రస్తావించారు. గ్రామాల్లో ఏవిధమైన నేరాలు జరుగుతున్నా వాటిపై సంబంధిత రికార్డులు సరిగా ఉంచుకోవాలని ప్రతిఒక్కరు నేర నియంత్రణకు కృషిచేయాలని సూచించారు. సివిల్ కేసులు, సైబర్ క్రైం,భార్యభర్తలకు సబంధించి అత్తారింటి వేధింపులు, నాటుసారాయి. గంజాయి, క్రిమినల్ కేసులు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే అధికారులకు సమాచారం అందించాలన్నారు. కేటాయించిన గ్రామాల్లో శాంతిభద్రతలు కాపాడడంలో రాజీ లేకుండా పనిచేయాలని సూచించారు. సైబర్ క్రైం దొంగతనాలు, రహదారి ప్రమాదాలు, చిన్నపిల్లలపై లైంగిక దాడులు సోషల్ మీడియా ద్వారా ప్రజలకు కలిగి నష్టాలు శాంతిభద్రతలపై అవగాహన కల్పించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన దిశయాప్‌పట్ల అవగాహన కల్పిస్తు డౌన్‌లోడ్ చేసుకొని ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలని తెలిపారు. దిశయాప్ వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలను వారికి అవగాహన కల్పించాలన్నారు. సోషల్‌మీడియాలో వచ్చే ఫ్రి గిఫ్ట్‌లకు అశపడిమోసపోవద్దని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, సిఐలు కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, నరసింహులు, రవీంద్ర ఎస్ఐలు వెంకటసుబ్బయ్య, హరి ప్రసాద్ల్‌పాల్గొనా ్నరు.

భార్యపై భర్త కత్తితో దాడి

నంద్యాల క్రైం, ఏప్రిల్ 28, ప్రభాతవార్తః పట్టణంలోని గోపాల్ నగర్‌కు చెందిన సానియా అనే మహిళపై ఆమె భర్త కరీమ్ కత్తితో మెడపై కోయడంతో తీవ్రంగా గాయపడ్డారు. గొండా పనిచేసుకొని జీవిస్తున్న కరీమ్ సానియాకు మూడు నెలల క్రితం వివాహం అయింది అప్పటి నుంచి భార్యపై కరీమ్ అనుమానం పెట్టుకున్నారు. పెళ్లియినప్పటి నుంచి భార్యను కొట్టడం, చిత్రహింసలకు గురిచేసేవాడు. శుక్రవారం సానియా ఇంట్లో ఉండగా గొంతుపై వీపుపై దాడిచేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వసుపత్రిలో చేర్చారు. ఈమేరకు అవుట్‌పోస్టు పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

3వ రోజుకు చేరుకున్న మంగళి కులస్థుల నిరసన దీక్షలు

– పలువురు ప్రముఖుల మద్దతు

ఆదోనిలీగల్, ఏప్రిల్28, ప్రభాతవార్త ; ఇతర కులస్థులు తమవృత్తిని(మంగళి వృత్తిని చేపడుతూ తమ జీవనోపాధికి తీవ్ర ఆటంకం కలిగిస్తున్నారని నాయిబ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షులు గౌడు ఈరన్న, గౌరవ అధ్యక్షులు రంగస్వాములు అన్నారు. నాయిబ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో మంగళ ఆంజనేయస్వామి ఆలయం ముందు చేపట్టిన నిరసన దీక్షలు శుక్రవారంతో 3వ రోజుకు చేరుకున్నాయి. 3వ రోజు దీక్షలకు రాయలసీమ కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎంఎల్ఏ ప్రకాష్‌జైన్, టీడీపీ భూపాల్‌చౌదరిలతో పాటు పలువురు మద్దతు తెలిపారు. అనాదిగా వస్తున్న తమ కులవృత్తికి ఇతరులు అడ్డం రాకూడదని మంగళి కులస్థులు పేర్కొన్నారు.

ప్రమోషన్ల పేరుతో వెట్టిచాకిరి

నంద్యాల టెక్నో, ఏప్రిల్ 28, ప్రభాతవార్తః పని సర్దుబాటు పేరుతో ప్రమోషన్లు కల్పించి ప్రభుత్వం ఉపాధ్యాయులతో వెట్టిచాకిరి చేయించుకుంటుందని ఎస్టీయు నాయకులు ధ్వజమెత్తారు. ఎస్టీయు కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు అజాంబేగ్‌లు మాట్లాడుతూ పాఠశాల విద్యాకమిషనర్ విడుదల చేసిన ఉత్తర్వుల్లో సర్‌ప్లస్‌గా ఉండి డిప్యూటేషన్‌పై పనిచేస్తున్నవారికి మా త్రమే డిప్యూటేషన్ రద్దుచేసి వారిని మాత్రమే తిరిగి పాఠశాలలకు పంపాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారన్నారు. ఉట్టికి లేక స్వర్గానికి లేక కేవలం రూ.2500ల అదనపు భత్యం అశచూపి ప్రమోషన్లు ఇచ్చి ఉపాధ్యాయులు అక్కడే కొనసాగమనిచెప్పడం సమంజసం కాదన్నారు. ప్రమోషన్లపై స్పష్టమైన ఉత్తర్వులు లేకపోవడంతో సుదూర ప్రాంతాల్లో పనిచేసే ఉపాధ్యాయులు ఈప్రమోషన్లు తాత్కాలికమో లేక శాశ్వతమో అర్థం కాక దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం డిప్యూటేషన్లు రద్దుచేసి ఉపాధ్యాయులను వారికి కేటాయించిన పాఠశాలలకు తిరిగి పంపాలని ఎస్టీయుగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలాలి, రా ష్ట్ర సహాధ్యక్షులు చంద్రశేఖర్, సీనియర్ నాయకుల సుబ్బరాయుడు, సుబ్బయ్య, శివశంకర్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

వెల్దుర్తి,ఏప్రిల్28,ప్రభాతవార్త : మండల కేంద్రమైన వెల్దుర్తిలో జగనన్నే మా భవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. పట్టణంలోని 14వ వార్డులో ఆయన గృహాసారథులు,సచివాలయం కన్వీనర్లు,వాలంటీర్లతో కలిసి ఇంటింటికి వెళ్లి లబ్దిదారులతో మాట్లాడారు.గత ప్రభుత్వానికి ఈ ప్రభుతా ్వనికి గల తేడాను ప్రజలకు ఆయన వివరించారు. సంక్షేమపథకాలు వైకాపా ప్రభుత్వంలో మీకు వస్తున్నాయా అని అడుగగా అన్ని మాకు అందుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి.యస్.ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

బడి బయట పిల్లందరిని బడిలో చేర్పించడం మన బాధ్యత

కర్నూలు విద్య, ఏప్రిల్ 28, ప్రభాతవార్తః బడిబయట ఉన్న పిల్లలందరిని బడిలో చేర్పించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని జూన్ 1 నాటికి సచివాలయాల వారిగా బడి బయట ఉన్న పిల్లల సంఖ్య వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టరు డా.జి సృజన విద్యాశాఖాధికారులను అదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి విద్యాశాఖకు సంబంధించిన పలు అంశాలపై ఎంపిడిఓలు, ఎంఇఓలు, జిల్లా అధికారులతో కలెక్టరు విడియోకాన్ఫరెన్స్ దా ్వరా సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ బడి బయట ఉన్న పిల్లల వివరాలు సేకరించడంలో ఎంపిడి, ఎంపిడిఓ, ఎంఇఓలు, ఉపాధ్యాయులు, సిఆర్పీలు,డిజిటల్ అసిస్టెంట్‌లు బాద్యతలు తీసుకోవాలని కలెక్టరు అదేశించారు. వివరాల సేకరణలో సాకులు చూపవద్దని ఖచ్చితంగా వివరాలు సేకరించి పిల్లలందరు బడిలో ఉండేలా చర్యలు ఉండాలన్నారు. జగనన్న గోరుముద్దకు సంబంధించి వంట ఎజేన్సీలు 1436 పాఠశాలలకు గాను 1365 పాఠశాలల్లో గ్యాస్ మీద వంటలు చేస్తున్నారని మిగతా పాఠశాలల్లో కట్టెల మీద వంటచేస్తున్నారని తమకు సమాచారం ఉందని ఈసంఖ్య ఇంకా పేరిగే అవకాశం ఉందని వాస్తవ నివేదికలు వచ్చేమంగళవారం నాటికి అందజేయాలని విద్యాశాఖాధికారులను అదేశించారు. పాఠశాలల్లో రక్తహీననతో బాదపడుతున్న బాలికలకు ఐరన్ ట్యాబ్‌లెట్స్ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈసమావేశంలో జిల్లా పరిషత్ సిఇఓ నాసర రెడ్డి, డిఇఓ రంగారెడ్డి, ఎస్ఎస్ఎ పిఓ వేణుగోపాల్, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ ఎంపోర్సుమెంటు స్టేషన్‌కు తనికీ చేసిన అసిస్టెంట్ కమీషనరు

కోవెలకుంట్ల,ఏప్రిల్ 28,ప్రభాతవార్త : పట్టణంలో ఉన్న స్పెషల ఎంపోర్సుమెంటు పోలీసు స్టేషన్ అ శాఖ కమీషనరు మదుమోహన్‌రావు శుక్రవారము తనికీ చేశారు. నూతనంగా నంద్యాల జిల్లా ఏర్పడముతో అ శాఖకు కొత్త కమీషనరు ప్రభుత్వం ఏర్పాటు చేయడముతో అయన బాద్యతలు తీసుకున్నారు. అందులో బాగంగా శుక్రవారము కోవెలకుంట్ల పోలీసు స్టేషన్‌ను అచన తనికీ చేశారు ఈకార్యక్రమంలో యస్ఐ రమేష్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

బిజెపిని సాగనంపి దేశాన్ని కాపాడుకుందాం

పెద్దకడుబూరు,ఏప్రిల్ 28,ప్రభాతవార్త : మతోన్మాద బిజెపిని సాగనంపి దేశాన్ని కాపాడుకుందామని సిపిఐ మండల కార్యదర్శి వీరేష్,సిపిఎం కార్యదర్శి తిక్కన్న,రైతుసంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పరమేష్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం బసలదొడ్డి,పులికనుమ,ముచ్చుగిరి,నెమిలికల్ గ్రామాల్లో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా సిపిఐ,సిపిఎం ఆద్వర్యంలో నేడు పెద్దకడుబూరులో జరిగే బహిరంగ సభకు అందరు హాజరు కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎల్ఐసి,రైల్వే,పరిశ్రమల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నామన్నారు. దేశ సంపదను ఆదానీ,అంబానీలాంటి పెట్టుబడిదారులకు ధారాదత్తం చేస్తున్న మోడీ చర్యలను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్,ఈరన్న, రామ్‌రెడ్డి, నాగప్ప, చిన్న వెంకటేష్,ఆనంద్,గోపాల్,బసవరాజు,నాగభూషణం,ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

గర్భిణిస్త్రీలను ప్రసవానికి ముందే ఆసుపత్రిలో చేర్పించండి

**– వడదెబ్బ బారిన పడ

మతోన్మాద బిజెపిని సాగనంపుదాం

హొళగుంద,ఏప్రిల్ 28,ప్రభాతవార్త : ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపిని సాగనంపుదాం దేశాన్ని కాపాడుకుందామని సిపిఐ మండల సహాయ కార్యదర్శులు పెద్దహ్యాట మారెప్ప,రంగన్న,ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యుడు శ్రీరంగలు అన్నారు. శుక్రవారం సిపిఐ ఆద్వర్యంలో మండలంలోని కోగిలతోట,ముద్దట మాగి,సమ్మతగేరి,మూగుమానుగుంది,సులువాయి గ్రామాల్లో ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చి 8సం॥లుగా ప్రజలపై అనేక భారాలు మోపుతూ బడా పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తూ నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతుందన్నారు. దేశంలో కోటీశ్వరులు శత కోటీశ్వరులవుతున్నారని పేదవాడు పేదవాడులాగే మారిపోతున్నాడన్నారు. రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చాక చాలాసార్లు విద్యుత్,బస్ చార్జీలు పెంచిందని నవరత్నాలు అంటూనే ప్రజలపై అనేక భారాలు మోపుతోందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి సలాంసాబ్,రైతుసంఘం నాయకుడు మౌలా,సిపిఐ పార్టీ కార్యకర్తలు ఇనాహీత్,వెంకన్న,నూర్‌భాష,మస్తాన్,అశోక్,యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆద్వర్యంలో రిలే నిరాహార దీక్ష

ఆలూరు,ఏప్రిల్ 28,ప్రభాతవార్త : ఆలూరు పట్టణంలోని సంతమార్కెట్‌లో నూతన షాపింగ్ కాంప్లెక్స్ మరియు ఎంపిడిఓ షాపింగ్ కాంప్లెక్స్‌లను వెంటనే ప్రారంభించాలని జనసేన పార్టీ ఆద్వర్యంలో శుక్రవారం రిలేనిరాహార దీక్ష కార్యక్రమాన్ని ఆలూరు జనసేన పార్టీ ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకప్ప మాట్లాడుతూ ఆలూరు మండల పరిషత్ ఆవరణంలో,సంత మార్కెట్‌లో దాదాపు రెండేళ్ల క్రితం నిర్మించిన కాంప్లెక్స్‌లకు వేలంపాటలు నిర్వహించాలని జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ వెంకప్ప డిమాండ్ చేశారు. రూఅర్బన్ నిధులు రూ.1.20కోట్లతో సంతమార్కెట్‌లోని 27గదులు,ఎంపిడిఓ కార్యాలయం ముందున్న రూ.80లక్షలతో నిర్మించిన కాంప్లెక్స్‌లను ఏళ్లు గడిచినా ప్రారంభానికి నోచుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉంచి పంచాయతీ,మండల అభివృద్ధికి తీవ్ర నష్టం కలిగిస్తున్నారని మండిపడ్డారు. అలాగే నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందారన్నారు. ఆలూరు నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి జయరాం దృష్టి సారించి దుకాణాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దుకాణాలు ప్రారంభించకపోవడం వల్ల అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందని ఆయన పేర్కొన్నారు. దీక్షలో కూర్చున్న నాయకులు హనుమంతు,అమీద్,పవన్,సిద్దలింగ, వీరేష్,కృష్ణ,మదీన, చంద్ర,వీరేష్ హొళగుంద,గంగాధర్,వీరేంద్ర,నాగరాజు,ఉదయ్,చత్రపతి తదితరులున్నారు.

తెలుగుదేశం తోనే అభివృద్ధి సాధ్యం

కొత్తపల్లి,ఏప్రిల్ 28,ప్రభాతవార్త: రాష్ట్రాభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని, గతంలో నారాచంద్రబాబునాయుడు చేసిన అభివృద్ధే తప్ప గంప మట్టి కూడ వేయలేదని నియోజకవర్గం ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.జయసూర్య తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు సంగమేశ్వరం నుండి జానాల గూడానికి రూ.7 కోట్లతో టిడిపి హాయాంలో మాంద్ర శివానందరెడ్డి మంజూరు చేయిస్తే ఇప్పుడున్న వైకాపా నాయకులు కమీషన్లకు కక్కుర్తిపడి ఇక్కడ రోడ్డే లేకుండా నిలిపిన చరిత్ర నాయకులదని, చిన్న గుమ్మడాపురం సంగమేశ్వరం, కొలనుభారతికి కోట్లాది రూపాయలు తెచ్చి అభివృద్ధి చేసిన ఘనత టిడిపిదే నని, అనాడు పంచాయితీరాజ్‌శాఖ మంత్రిగా ఉన్న నారాలోకేష్‌బాబు సహాయ సహకారాలతో శివానందరెడ్డి ప్రతి గ్రామంలో ఎల్ఇడి బల్బులు,సీమెంట్ రోడ్లు, ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ కోసం నిధులు తెచ్చాడని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ జడ్.వెంకటరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ లింగస్వామిగౌడు, సీనియర్ నాయకులు నాగేశ్వరరావుయాదవ్, మోహన్, లింగన్న, శివకుమార్, రాజు, జానకిరాముడు తదితరులు పాల్గొన్నారు.

నేడు వేలంపాటలు

హొళగుంద,ఏప్రిల్ 28,ప్రభాతవార్త : హొళగుంద పోలీస్‌స్టేషన్ పరిధిలో గతంలో మద్యం కేసుల్లో పట్టుబడిన వాహనాలకు నేడు వేలంపాటలు నిర్వహిస్తున్న ఎస్ఐ శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఉదయం 10గంటలకు స్థానిక పోలీస్‌స్టేషన్ దగ్గర బైక్‌లు, ఆటోలు,కార్లు మొత్తం 27వాహనాలకు అధికారుల సమక్షంలో బహిరంగ వేలంపాట వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వారు వేలంపాటలో పాల్గొని వేలంలో పాడిన డబ్బును జమచేసి వాహనాలను పొందవచ్చని ఎస్ఐ తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు వారి ఆధార్ జిరాక్స్ తప్పక తీసుకురావాలన్నారు.

మిషనరీ భవనాన్ని ఆక్రమిస్తే కేసులు తప్పవు

ఆలూరు,ఏప్రిల్ 28,ప్రభాతవార్త : మండల పరిధిలోని మొలగవల్లి గ్రామంలో లండన్ మిషనరీ భవనాన్ని ఆక్రమిస్తే అట్టివారిపై కేసులు తప్పవని ఇంచార్జ్ తహశీల్దార్ విజయ్‌కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా శుక్రవారం తహశీల్దార్ మాట్లాడుతూ మొలగవల్లి కొట్టాల గ్రామంలో స.నం 179-ఎలో ఉన్న లండన్ మిషనరీ భవనాన్ని ఎవరైనా ఆక్రమిస్తే కేసు నమోదు చేస్తామన్నారు. గ్రామస్తులు,పత్రికలు,సోషల్ మీడియాలో వచ్చిన కథనాలపై విచారణ జరపాలని విఆర్ఓకు సూచించినట్లు తెలిపారు. ఆన్‌లైన్ అడంగల్,ఆర్ఓఆర్‌లో లండన్ భూమిగా చూపుతుందన్నారు. ఈ భవనం అప్పట్లో లండన్ మిషనరీ ఇచ్చిన భవనం క్రైస్తవ సంఘానికి మాత్రమే హక్కులు ఉంటాయన్నారు.

మేడేను జయప్రదం చేయండి

హొళగుంద,ఏప్రిల్ 28,ప్రభాతవార్త : మే 4వ తేదీన జరిగే మే డేను జయప్రదం చేయాలని డివిజిన్ నాయకుడు వెంకప్ప,ఐఎఫ్‌టియు బడిగె వెంకటేష్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం వారు మాట్లాడుతూ మే నెల 4న రాయలసీమ ప్రగతిశీల హమాలీ యూనియన్ ఆద్వర్యంలో మేడే కార్మిక దినోత్సవాన్ని హొళగుందలో విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు. కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ స్కీం రంగాల ఉద్యోగ కార్మికులను రెగ్యులర్ చేయాలని,4లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 137వ మేడే సందర్భంగా జాతీయ కనీస వేతనం రూ.27వేలుగా నిర్ణయించాలని మోటరు,హమాలీ తదితర కార్మిక సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని,సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలన్నారు. అలాగే విశాఖ స్టీల్‌తో సహా ప్రభుత్వ రంగాల సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని,ఈపిఎఫ్ కనీస పెన్షన్ రూ.10వేలు చేయాలని కోరుతూ మే 4న హమాలీ యూనియన్ ఆద్వర్యంలో ర్యాలీగా పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

కులవృత్తుల వారిని గౌరవించాల్సిందే

ఆదోని రూరల్,ఏప్రిల్ 28,ప్రభాతవార్త : కులవృత్తులు చేసుకునే వారి సాంప్రదాయాలను గౌరవించాల్సిందేనని వాల్మీకి సాయిప్రసాద్ అన్నారు. నాయీ బ్రాహ్మణులు చేస్తున్న దీక్షకు 3వ రోజు శుక్రవారం వాల్మీకి సంఘం నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వాల్మీకి సాయిప్రసాద్ మాట్లాడుతూ నాయీబ్రాహ్మణ కులం కొన్ని ప్రత్యేకమైన అంశాలకు ఉన్నదన్నారు. పుట్టిన వెంట్రుకల విషయంలో మొదటగా నాయీబ్రాహ్మణుల చేతను మనం గుండు చేయించుకుంటామని అలాగే శభకార్యములకు కూడా నాయీబ్రాహ్మణులతోనే మేళతాళాలు అనుసరిస్తామని ఇలా మరెన్నో కార్యక్రమాలకు ప్రతిఒక్క శుభకార్యాలకు నాయీబ్రాహ్మణులతోనే మనం చేయించుకోవడం మన పూర్వం నుంచి వస్తున్నటువంటి ఆచారమన్నారు. మరి ఇప్పుడు ఈ విధంగా చేయడం సరైంది కాదని కావున వారికి తగిన న్యాయం చేయాలని ప్రభుత్వ అధికారులకు మరియు ప్రజా ప్రతినిధులను కోరారు. వారికి మేము సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్,రమేష్,శివ,ధను,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండ గ్రామ పంచాయతీ అభివృద్ధే మా ధ్యేయం..

పత్తికొండ,ఏప్రిల్ 28,ప్రభాతవార్త : పత్తికొండ గ్రామ పంచాయతీ అభివృద్ధే తమ ధ్యేయమని సర్పంచ్ కొమ్ము దీపిక,పంచాయతీ సలహాదారు ఎస్ నాగరత్నమ్మలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక కుమ్మరి వీధి 19వ వార్డు నందు లక్ష్మమ్మ గుడి దగ్గర నుండి సిమెంటు రోడ్డుకు వారు భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొమ్ము దీపిక,పంచాయతీ సలహాదారు ఎస్ నాగరత్నమ్మలు మాట్లాడుతూ పత్తికొండ గ్రామ పంచాయతీకి నిధుల కొరత ఉన్నప్పటికీ గ్రామ పంచాయతీ అభివృద్ధి పథంలో నడిపించడమే తమ లక్ష్యమన్నారు. అంతేకాకుండ మేజర్ గ్రామ పంచాయతీ అయినప్పటికీ చాలాచోట్ల కాలువలు, సిసిరోడ్లు నీటి పైపులు ఇలా అనేక పనులు చేయిస్తున్నామని గ్రామ పంచాయతీ పరిధిలో ఏ సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకొస్తే తీరుస్తామన్నారు. ఇప్పటికే అనే పనులు చేసినా కూడా సంబంధిత కాంట్రాక్టర్లు వచ్చిరాని బిల్లులతో సతమతమవుతున్నారని త్వరగా బిల్లులు విడుదల చేస్తే మరింత అభివృద్ధికి దోహదపడతామన్నారు. అలాగే 19వ వార్డు లక్ష్మమ్మ కాలనీ నందు బైపాస్‌కి వెళ్లే రోడ్డు కూడా వేయిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ కళావతి,19వ వార్డుమెంబర్ బాలభాష,వార్డుమెంబర్లు బండి మస్తాన్,మాస్టర్ షేక్షావలి,లింగన్న, సుంకన్న,కొమ్ము నెట్టికల్లు,ఏఈ వెంకటేశ్వర్లు,వార్డు సభ్యులు రవిచంద్ర,నాగరాజు,రామాంజనేయులు, మద్దిలేటి, నాగేశ్వరమ్మ,ఆలయ పూజారమ్మ తదితరులు పాల్గొన్నారు.

చిలకలడోణలో రెండోరోజు సాగిన గడప-గడపకు మన ప్రభుత్వం

చిలకలడోణ(మంత్రాలయం),ఏప్రిల్ 28,ప్రభాతవార్త: మీరు ఎవ్వరూ బాధపడకండి..మీకు అండగా మేము ఉంటాం అంటూ వైసిపి యువజన నాయకులువై.ప్రదీప్‌రెడ్డి గ్రామ ప్రజలకు భరోసానిస్తూ చిలకలడోణ గ్రామంలో రెండోరోజు గడప-గడపకు మన ప్రభుత్వం కొనసాగింది.గ్రామంలోని ప్రతిఇంటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఆరాతీశారు.అదేవిధంగా గ్రామానికి చెందిన ఎహానంది అనేవ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటివద్ద ఉండడంతో వ్యక్తిని పరామర్శించి రూ.10,000 తక్షణ సహాయాన్ని అందజేశారు.గ్రామానికి చెందిన కర్రె లక్ష్మణ్ణ అనేవ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు.లక్ష్మణ్ణ కుమారుడు హరికృష్ణ చదువుకు అయ్యేఖర్చు తానే భరిస్తానని తెలిపారు.అదేవిధంగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఉల్లిగడ్డల తిమ్మప్పను పరామర్శించారు.అవసరమైతే తిమ్మప్పకు అయ్యే వైద్యఖర్చులు భరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి,ఎస్ఐ వేణుగోపాల్‌రాజు,సొసైటీ చైర్మెన్ వెంకటరెడ్డి,పిఆర్ఏఈ నరసింహులు,ఏఓ గణేష్,ఐసిడిఎస్ సూపర్ వైజర్ భాగ్యలక్ష్మిభాయి,ఎంపిడిఓ ప్రభావతి,ఏపిఓ తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

మే 1న నూతన ఏకె క్లినిక్ ప్రారంభం

హొళగుంద,ఏప్రిల్ 28,ప్రభాతవార్త : మండల కేంద్రమైన హొళగుందలో నూతన ఏకె క్లినిక్‌ను మే 1వ తేదీన ప్రారంభోత్సవం చేస్తున్నట్లు ఏకె క్లినిక్ నిర్వాహకులు ఇమామ్ భాషా తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఏకె క్లినిక్‌లో హొళగుంద,చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కీళ్లనొప్పులు,డెంగ్యూ,మలేరియా, షుగర్,థైరాయిడ్,గ్యాస్ట్రబుల్ మొదలకు వ్యాధులకు చికిత్స చేయబడునన్నారు. అలాగే చిన్నపిల్లలు,స్త్రీలకు ప్రత్యేకంగా చూస్తామన్నారు. మే 1న ఉదయం 9గంటల నుండి మద్యాహ్నం 1వరకు సాయంత్రం 4గంటల నుండి రాత్రి 8గంటల వరకు వైద్యులు పి మహేంద్రనాథ్‌కుమార్ ఎండి(పిఏఈడిఐఏటిఆర్ఐసిఎస్),వైద్యురాలు షబానా పర్వీన్ ఎంబిబిఎస్ (ఎఫ్‌జిఓ)(ఏహెచ్ఈఆర్ఎఫ్)లు అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఏకె ఆసుపత్రి సినిమా రోడ్డులో అందుబాటులో ఉంటుందని తెలిపారు.

దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా

ఆలూరు,ఏప్రిల్ 28,ప్రభాతవార్త : ఆలూరు నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శుక్రవారం ఆలూరు నియోజకవ ర్గంలోని హొళగుంద మండల పరిధిలోని మార్లమడికి గ్రామానికి చెందిన సర్పంచ్ యంకప్ప తనయుడు రమేష్‌కు మంత్రి రూ.20వేలు విరాళం అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గ్రామంలో వెలసిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి రథోత్సవం సందర్భంగా రూ.20వేలు అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ముద్దటమాగి రాఘవేంద్ర తదితరులున్నారు.

రేపటి నుండి పాండురంగస్వామి బ్రహ్మోత్సవాలు

కోవెలకుంట్ల,ఏప్రిల్ 28,ప్రభాతవార్త : పట్టణ ప్రజల అరాధ్యదైవమైన పాండురంగస్వామి బ్రహ్మోత్సవాలు రేపటి నుండి మే 11వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు అలయక మిటి చెప్పారు. అందులో బాగంగా 30వ తేదిన అదివారము రాత్రి కోట తిరుణాల, 1వ తేది సోమవారముఎ రాత్రి పేట తిరుణాల, 2వ తలేది మంగలవారము రాత్రి కేనేటి తిరుణాల, 3వ తేది బుదవారము రాత్రి (తెల్లవారితేగురువారము)ఉదయం 4గంటలకు చిత్తానక్షత్ర స్వామి వారి కల్యాణము 4వ తేదిన గురువారము రా త్రి హనుమద్వాహనము,5వ తేదిన శుక్రవారము రాత్రి సింహవాహనము,6వ తేదిన రాత్రి శేషవాహనము7వ తేది రాత్రి గరుడ వాహనము 8వ తేది రాత్రి గజేంద్రవాహనము 9వ తేది మంగళవారము ఉదయం 10.30నిమిషాలకు పూర్ణాహూతి సాయంత్రము రథోత్సవము 10వ తేదిన బుదవారము సాయంత్రము 4గంటలకు మైలతేరు, 11వతేది గురువారము ఉదయం వసంతోత్సవము రాత్రి 8గంటలకు నాకబలిలో ఉత్సవాలు ముగుస్తాయని చెప్పారు.

నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

కౌతాళం, ఏప్రిల్28, ప్రభాతవార్త ; మండలంలోని కల్లుదేవకుంటలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర కొనసాగుతోంది. ఈ మేరకు శుక్రవారం కౌతాళం మండలంలోని తిప్పలదొడ్డి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు నానాపురం పొడుగు ఈరన్న, నాగిరెడ్డి, వార్డుమెంబర్ ఈడిగ వీరేష్‌తో పాటు 15 కుటుంబాలు వైఎస్సార్సీపీ నుంచి టీడీపీ పార్టీలోకి నారా లోకేష్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. తిప్పలదొడ్డి సర్పంచ్ శారద, మల్లయ్య ఆధ్వర్యంలో మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి సమక్షంలో వైసీపీ పార్టీ నుంచి వచ్చిన కార్యకర్తలకు నారా లోకేష్ టీడీపీ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టీడీపీలో చేరిన నానాపురం పొడుగు ఈరన్న, నాగిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ పార్టీ విధివిధానాలు నచ్చక, ఆ పార్టీపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత దృష్ట్యా తాము వైసీపీ పార్టీని వీడినట్లు చెప్పారు. టీడీపీ పార్టీ విధానాలు తమకు నచ్చాయని, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని వారు చెప్పారు. దాదాపు వైసీపీ పార్టీ ఆవిర్భావం నుంచి తాము వైసీపీలో ఉన్నప్పటికీ తమను ఎవరూ గుర్తించలేదన్నారు. మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, టీడీపీ రైతుసంఘం జిల్లా కార్యదర్శి వెంకటపతిరాజు, టీడీపీ జిల్లా కార్యదర్శి కొట్రేష్‌గౌడ్, కాకం రామాంజనేయులు, కుప్పగల్ చిన్నారెడ్డి, తలారి రాముడు, చిన్నప్ప, ఉరుకుంద, రఘురాము, కోసిగి వెంకన్నలు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

ఆదోనిలీగల్, ఏప్రిల్28, ప్రభాతవార్త ; ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం ఆదోనిలో చోటు చేసుకుంది. రైలే్వ ఎస్ఐ రామస్వామి తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని వాల్మీకినగర్‌కు చెందిన బోయ శ్రీరాములు(43) శుక్రవారం ఆదోని-ఇస్వీ రైల్వేస్టేషన్ మధ్య డోన్ రైల్వే లైన్ 494/14-16 కి.మీ. రాయి వద్ద రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి ఎస్ఐతో పాటు సిబ్బంది చేరుకున్నారు. వివరాలు సేకరించారు. అయితే వాల్మీకినగర్‌కు చెందిన శ్రీరాములుగా గుర్తించారు. కుటుంబపోషణపై తరుచూ భార్యాభర్తలు గొడవపడేవారు. ఈ క్రమంలో శ్రీరాములు మద్యానికి బానిసయ్యాడు. మద్యంకు డబ్బులు ఇవ్వాలని భార్యతో గొడవపడేవాడు. ఈ నేపథ్యంలో భార్య భర్తతో గొడవ పడి పుట్టినిల్లు అయిన ఇబ్రహీంపురంకు వెళ్లిపోయింది. దీంతో మనోవేదనకు గురైన శ్రీరాములు రెండు రోజులక్రితం పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఆదోని ఏరియా ఆస్పత్రిలో చేర్పించారు. గురువారం ఆదోని ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఎవరికీ చెప్పకుండా బయటికి వెళ్లిపోయాడు. శుక్రవారం ఉదయం రైలు పట్టాలపై శవంగా కనిపించాడు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రామస్వామి తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పంచనామా నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

తిరుగుబాటు.... చెప్పుకుంటే సిగ్గుచేటు

- మల్లికార్జున రిజర్వాయర్‌పై ప్రకటన చేయాలి

మిడుతూరు, ఏప్రిల్28, ప్రభాతవార్త ; అంతా వింత పోకడ... అందరూ అధికార పార్టీకి చెందిన వారే వాలంటీర్లను ఎంపిక చేసింది. వారే మా మాట వినడంలేదంటున్నది అధికార పార్టీ నాయకులే. ప్రతిపక్షాలు వారు ఊసే ఎత్తడం లేదు. మేమంటే లెక్క లేదా అంటూ వైకాపా నాయకులు వాలంటరీ వ్యవస్థపై ఎందుకు విరుచుకుపడుతున్నారు. ఇది ప్రభుత్వంపై వ్యతిరేకత....? తిరుగుబాటా...? చెప్పుకుంటే సిగ్గుచేటు. సిగ్గు పోతుందని వైకాపా ప్రజాప్రతినిధులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. మరోవైపు మల్లికార్జున రిజర్వాయర్ ఉందా..? అంటూ ప్రజలు మరోవైపు కంటిమీద కునుకు లేకుండా ఆందోళన చెందుతున్నారు. ఒక అధికార పార్టీకి చెందిన సర్పంచ్ ఏకంగా నేను ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా మండల సర్వసభ్య సమావేశంలో కేక్ కట్ చేసి నిరసన వ్యక్తం చేసే ప్రయత్నం చేశారు. మండల అభివృద్ధి కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, సింగిల్‌విండో చైర్మన్ తమిదేల నాగతులసిరెడ్డి, సర్పంచులు ఫణిభూషణ్‌రెడ్డి, స్వామిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిలతో పాటు మరికొందరు పరిష్కారం కానీ సమస్యలతో పాటు వాలంటరీ వ్యవస్థ పనితీరుపై తీవ్రస్థాయిలో అధికారులపై ధ్వజమెత్తారు. వాలంటరీలు ఎలాంటి సమాచారం ఇవ్వడంలేదని నిర్లక్ష్యం వహిస్తున్నారని, దీంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని ప్రజాప్రతినిధులు అన్నారు. వాలంటీర్ల సమస్య గ్రామ పంచాయతీ కార్యదర్శులకు తెలిసిన వారు ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. ఇంకా మరింత చెప్పుకుంటే సిగ్గు పోతుంది అంటున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమాజానికి మంచి చేయాలనే సంకల్పంతో వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేస్తే ఫోన్ చేసినా వారు ఎత్తరని, సరైన సమాచారం ఇవ్వరని అసలు వాలంటరీ వ్యవస్థనే సక్రమంగా పనిచేయడంలేదని అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు తేల్చి చెబుతున్నారు. ఇది ఇలా ఉండగా కొత్తగా మల్లికార్జున రిజర్వాయర్ అనే పేరు తెరపైకి వచ్చింది. మిడుతూరు మండలంలోని దేవనూరు గ్రామ పరిధిలో ఈ రిజర్వాయర్ నిర్మాణం జరగబోతుందని, దీంతో చుట్టుపక్కల గ్రామాలైన దేవనూరు, సున్నంపల్లి, చింతలపల్లి, కాజీపేట గ్రామాలు నీటి ముంపునకు గురవుతాయనే ప్రచారంతో ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ రిజర్వాయర్ నిర్మాణంపై పూర్తిస్థాయిలో ఎవరు సమాచారం ఇవ్వలేని పరిస్థితి. మల్లికార్జున రిజర్వాయర్ గురించి మాకు ఎలాంటి సమాచారంలేదని, కేవలం ఈ ప్రాంత పరిధిలో భూములు విలువలు గురించి సమాచారం అడిగారని తహసీల్దార్ సిరాజుద్దీన్ అన్నారు. మరి మా పొలాలు, గ్రామాలు పోయి మాకు ఉపయోగంలేని ఇలాంటి రిజర్వాయర్ మాకెందుకని ప్రజల్లో నెలకొన్న తీవ్రస్థాయి వ్యతిరేకతను ప్రజాప్రతినిధులు గుర్తించాల్సిన అవసరం ఉంది. అంతేగాకుండా ఈ ప్రాంతంలో రిజర్వాయర్‌పై స్థానిక ప్రజాప్రతినిధులైన నియోజకవర్గ ఎమ్మెల్యే తోగరు ఆర్థర్, ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డిలు స్పందించి అనుమానాలపై ఒక ప్రకటన చేయాల్సిన అవసరం ఉంది. ఏదే ఏమైనా వాలంటరీ వ్యవస్థపై వైకాపా నాయకులు బహిరంగంగా విమర్శించడం కొసమెరుపు.

ఉపాధి కూలీలకు రెండు పూటల మస్టర్ రద్దు చేయాలి

కొత్తపల్లి,ఏప్రిల్ 28,ప్రభాతవార్త: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు రెండు పూటల మస్టర్ వేసే విధానాన్ని రద్దు చేసి ఒక్క పూట మాత్రమే వేయాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిలు స్వాములు, బాలయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని శివపురం గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనుల వద్దకు వెళ్ళి కూలీలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకంలో మార్పులు తెచ్చి కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, రెండు పూటల ఆన్‌లైన్ మస్టర్ వేస్తేనే కూలీలకు వేతనాలు వస్తున్నాయని, ఆన్‌లైన్ విధానం వల్ల మేటీలకు, నెట్‌వర్క లేక ఇబ్బందులు పడుతున్నారని, ఫ్రీల్డు అసిస్టెంట్లపై పని భారం పెరిగిందని టెక్నికల్ అసిస్టెంట్లు కనీసం పనుల వైపు వెళ్ళకుండా ఆఫీసులలోనే ఉంటున్నారని, మెడికల్ కిట్లు,కనీస వసతులు లేక కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాటర్ అలవెన్స్‌లు, సమ్మర్ అలవెన్స్‌లు ప్రభుత్వం రద్దు చేసిందని, ఇప్పటికైన ప్రభుత్వం ఆలోచించి మస్టర్ విధానాన్ని మార్చాలని, పని ముట్ల అందజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు శివగౌడ్, వెంకటేశ్వరగౌడ్, మద్దమ్మ, లీలావతి, మహేశ్వరమ్మ, నాగశేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ దమ్ముంటే..ఎంఎల్‌ఏగా బాలనాగిరెడ్డిపై పోటీచెయ్

- మేము ఓడిపోతే ఆస్తులన్ని రాసిచ్చి రాజకీయాల నుండి తప్పుకుంటాం

- మీరు ఓడిపోతే ఏమి చేస్తారు- బాలనాగిరెడ్డిపై అసత్య అరోపణలు మానుకోవాలి- వైసిపి యువజన నాయకులు ప్రదీప్‌రెడ్డి

చిలకలడోణ(మంత్రాలయం),ఏప్రిల్ 28,ప్రభాతవార్త: లోకేష్ దమ్ముంటే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మా ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డిపై పోటీచేసి గెలిచి చూపించు మేము ఓడిపోతే మా ఆస్తులన్ని మీకు రాసిచ్చి శాశ్వతంగా రాజకీయాలనుండి తప్పుకుంటాం.మీరు ఓడిపోతే ఏమి చేస్తారో ప్రజలకు చెప్

రైతులను అన్నివిధాల అదుకుంటాం

- పూలబాటలో సాగిన లోకేష్ యువగళం పాదయాత్ర
- జగన్‌ను ఇంటికి సాగనంపుతాం
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

నందవరం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక అన్ని విధాల అదుకుంటామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రైతులకు భరోసా ఇచా ్చరు. శుక్రవారం ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండలంలో మాజీ ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర్‌రెడ్డి అధ్వర్యంలో నారా లోకేష్ నిర్వహించిన యువగళం పాదయాత్రకు ప్రజలు, టిడిపి కార్యర్తలు, ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమానులు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు.

ఇబ్రహిం పురం నుంచి ప్రారంభమైన పాదయాత్ర మాచాపురం గ్రామాల మీదుగా నందవరం వరకు పూలబాటగా సాగింది. కిలోమీటర్ల మేర అభిమానులు, కార్యకర్తలు ట్రాక్టర్లు, ఆటోలతో రోడ్డుపైపూలు చల్లుతూ లోకేష్‌ను పూలబాటలో నడిపించడం చర్చనీయాంశంగా మారింది. ఇబ్రహింపురం గ్రామంలో మిరప రైతులతో మాట్లాడి రైతు కష్టాలు తెలుసుకొని టిడిపి అధికారంలోకి వచ్చాక అన్నిరకాలూ అదుకుంటామని తెలిపారు. జగన్ వ్యవసాయాన్ని పండుగలా చేస్తామని చెప్పి రైతులను మోసం చేశారన్నారు. ఏవరు ఎంత ఒత్తిడి చేసినా మోటార్లకు మీటర్లు బిగించుకునేందుకు ఒప్పుకోవద్దని సూచించారు. ఒక సంవత్సరం అగితే మన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అన్ని రకాల న్యాయంచేస్తామన్నారు. కొట్టాల, మాచాపురం గ్రామాల వద్ద మహిళలతో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో జగన్‌కు బుద్ధిచెప్పి సైకో జగన్‌ను శాశ్వతంగా ఇంటికి సాగనంపాలన్నారు. యువగళం పాదయాత్రలో రైతులతో ముఖాముఖీ మాట్లాడుతూ రైతుల సమస్యలను అధికారంలోకి రాగానే కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ తరుపున లక్ష రూపాయలు అందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు గౌడ్, జడ్పీటిసి వైస్ చైర్మన్ పుష్పవతి, మాజీ ఎల్ఎల్‌సి డైరెక్టరు గడ్డం నారాయణరెడ్డి, సోమలగూడూరు వెంకటరామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మాచవరం మాజీ సర్పంచ్ కాశీంవలి, నడిపి పేరు సాబ్, పెద్ద వలి, మండల కన్వీనర్ చిన్నరాముడు రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు ఈరన్నగౌడ్, జోహరాపురం గజేంద్రరెడ్డి, రాయచోటి రామకృష్ణారెడ్డి, గురజాల శివారెడ్డి, నాగలదిన్నె జబ్బర్, చిన్నకొత్తిలి సత్తిరెడ్డి, పెద్దకొత్తిలి ఆదిశేషు, మిట్టసోమాపురం వీరేష్, ఇబ్రహింపురం నరసింహులు, మారెన్న తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గారు.... కళ్యాణమండపం ఎప్పటిలోగా పూర్తిచేస్తారు : భూమా బ్రహ్మానందరెడ్డి

నంద్యాల టెక్కె, ఏప్రిల్ 28, ప్రభాతవార్త: నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి గారు చెరువు కట్ట వద్ద తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన బలిజ సంఘీయుల కళ్యాణ మండపాన్ని ఎప్పటిలోగ పూర్తిచేస్తారో తెలపాలంటూ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి సెల్ఫి ఫోటోతో ఎమ్మెల్యేకు చురకలు అంటించారు. ఈసందర్భంగా తెదేపా నాయకులు భూమా బ్రహ్మానందరెడ్డి శుక్రవారం కళ్యాణమండపం వద్దకుచేరుకొని సెల్ఫిఫోటో దిగిన అనంతరం మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కళ్యాణ మండపం నిర్మాణానికి రూ.3 కోట్ల నిధులు విడుదల చేశామన్నారు. తనహయాంలో చేపట్టిన నిర్మాణం మాత్రమే కళ్ళకు కనబడుతుందని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అయినా ఇంతవరకు కల్యాణమండపం నిర్మాణం పూర్తి కాకపోవడానికి కారణమేమిటో ఎమ్మెల్యే చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో అపద్ధపు హామిలతో బలిజ సంఘీయుల ఓట్లను దండుకొని వారి చిరకాల కోరిక అయిన కళ్యాణ మండపం నిర్మాణాన్ని పూర్తి చేయకుండా మోసం చేస్తున్నారని బలిజయుల కల కలగానే మిగిలిపోయేలా చేస్తున్నారని బ్రహ్మానందరెడ్డి ఏద్దేవా చేశారు.

టిడిపి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

ఉయ్యలవాడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త: మండలంలోని బస్టాండ్ అవరణలో యువగళం పాదయాత్రలో భాగంగా 4 వేల కిలోమీటర్ల పాదయాత్రను విజయవంతం చేయాలని మండలంలోని కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి హాయంలోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని అనాడు టిడిపి ప్రభుత్వంలోనే ప్రతి గ్రామంలో ప్రతివీధిలో రోడ్లు, లైట్లు తాగనీరు అందించడం చేసిందని వాటికే శిలాఫలకాలు వేసుకొని వారి గొప ్పలు చెప్పుకుంటున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఓట్లు వైసీపీ నాయకులు ఓటు అడిగేందుకు ఏవరు వచ్చినా చొక్కాపట్టుకొని అడగండి అన్నారు. ఏఒక్కరికైనా ఉద్యోగాలు ఇచ్చారా, అని అడగండి, వైసీపీ ప్రభుత్వం చెప్పింది ఒకటి, చేసింది ఒకటి ప్రజలకు ఉపయోగపడే పథకాలున్నాయా అనాడు మద్యపాన నిషేదమన్నారు. చేయకపోవడమే కాకుండా వైన్‌షాపుల్లో పిచ్చిబ్రాండ్‌లు తీసుకువచ్చి మందుబాబుల అరోగ్యాలు దెబ్బతినేలా చేస్తున్నారన్నారు. గ్యాస్ ధరలు పెంచి, పెట్రోల్ రెట్లు, విద్యుత్‌చార్జీలు, నిత్యావసర ధరలు అకాశానంటు తున్నాయన్నారు. సామాన్య ప్రజలపై భారం మోపారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీని ఓడించి టిడిపిని గెలిపించండి అని పిలుపునిచా ్చరు. త్వరలో ఆళ్లగడ్డలో లోకేష్ యువగళం పాదయాత్రకు ప్రతిఒక్క నాయకుడు, కార్యకర్త తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, బోరెడ్డి శేఖర్‌రెడ్డి, నర్సిరెడ్డి, కూడాల నారాయణరెడ్డి, అనంతరామసుబ్బారెడ్డి, బోరెడ్డి గోపాల్‌రెడ్డి, ఆకుల వెంకటసుబ్బయ్య, శివరామిరెడ్డి మండలలోని టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మే 10 లోగ అన్‌లైన్‌లో అక్రిడేషన్‌కు దరఖాస్తులు సమర్పించాలి : జిల్లా కలెక్టరు

నంద్యాల, ఏప్రిల్ 28, ప్రభాతవార్త: నంద్యాల జిల్లాలోని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ఫ్రిల్యాండ్స్, వెటరన్, న్యూస్ ఎజేన్సీ జర్నలిస్టులు నూతన అక్రిడేషన్ కొరకు అన్‌లైన్ ద్వారా మే నెల 10వ తేదిలోగ దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టరు మరియు జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ డా.మనజీర్ జిలాని సామూన్, శుక్రవారం తెలిపారు. రెండు సంవత్సరాల వ్యవధిలో 2023-24కు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి నేటి నుంచి అన్‌లైన్‌లో సమాచార శాఖ వెబ్‌సైట్ నందు వివరాలను అప్లోడ్ చేసుకొని ప్రింట్ డాక్యుమెంట్ కాపీలను నంద్యాల సమాచార పౌర సంబంధాల శాఖ డిపిఆర్వో కార్యాలయంలో దరఖాస్తులు అందించాలన్నారు. డాక్యుమెంటు వివరాలన్ని ఈనెల 10వ తేదిలోగ నిర్ణితఫారంలో వ్యక్తిగత ధరఖాస్తులు సమర్పించాలి. జిఒ.నం.38లోని నియమ నిబంధనలు పాత్రికేయులందరు పాటించాలని తెలిపారు. మీడియా సంస్థ ద్వారా అందించాల్సిన పత్రాలను కూడ సమర్పించాలి. ఆర్ఎన్ఐకి సమర్పించిన వార్షిక రిటర్నల యొక్క తాజ కాపీ సర్టిఫికెట్‌లు, లైసెన్స్, కేబుల్ టెలివిజన్ నెట్‌వర్కు నియంత్రణ చట్టం 1995 రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌లు, షాప్స్ అండ్ ఎస్టాబ్లిస్‌మెంట్ యాక్టు కింద రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కాపీలను జతపరచాలని అదేశించారు. ఈ అవకాశాన్ని మీడియా ప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈనెల 30 ఆదివారం పాఠశాలల పనిదినంగా ఉండాలి

1998, 2008 ఉపాధ్యాయుల తాత్కాలిక టర్మినెట్

నంద్యాల విద్య, ఏప్రిల్ 28, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈనెల 30వ తేది ఆదివారం జిల్లాలోని అన్ని పాఠశాలలు చివరి పనిదినంగా పాటించాలని ఉపాధ్యాయులందరు తప్పనిసరిగా విధులకు హాజరుకావాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ తెలిపారు. 29వ తేదిన జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు సంబంధించిన ప్రొగ్రెస్ కార్డులు, విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి అందులో ఇవ్వాలని పాఠశాలల అభివృద్ధి కోసం పేరెంట్స్ కమిటీలు భాగస్వామ్యంతో ఇలాంటి కార్య క్రమాలు నిర్వహించాలని ఆమె అదేశించారు. ఇటీవల 1998 డిఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులు, 2008లో నియామకం అయిన ఉపాధ్యాయులు ఈనెల 30వ తేది వరకు విధులు నిర్వహించాలని అనంతరం వారిని తాత్కాలికంగా తొలగిస్తు విద్యాశాఖ కమిషనరు సురేష్‌కుమార్ ప్రత్యేక ఉత్తర్వులు శుక్రవారం జారీచేసినట్లు డిఇఓ అనురాధ తెలిపారు. ఆ ఉత్తర్వుల మేరకు మినిమం టైం స్కేల్ ప్రకారం నియమించబడిన వారు నిబంధనల మేరకు వారి కాంట్రాక్టు పరిధి పది నెలల మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు. 2022-23 విద్యాసంవత్సరం ఈనెల 30వ తేదితో ముగుస్తుంది. నిబంధనల మేరకు వారిని ఈనెలాఖరు వరకే విధుల్లో ఉంచుకోవాలని ఉత్తర్వులు జారీచేశారు. మే 1వ తేది నుంచి జూన్ 11వ తేది వరకు వేసవి సెలవులు ఉన్నకారణంగా ఆ సెలవుల్లో వారికి తాత్కాలికంగా తొలగించామని ఆ ఉత్తర్వులు పేర్కొన్నారు. తిరిగి 2023-24 విద్యాసంవత్సరం ప్రారంభం రోజు జూన్ 12న విధులకు హాజరుకావాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. విధుల్లో చేరేటప్పుడు కుదుర్చుకున్న అగ్రిమెంట్ ప్రకారం ఈ నిబంధనలు పాటించాలని అన్ని జిల్లా ఉపవిద్యాశాఖాధికారులకు, ఎంఇఓలకు తెలియజేసినట్లు ఆమె పేర్కొన్నారు.

పిడుగుపాటుకు వృషభం మృతి - రూ.60 వేలు నష్టం

కౌతాళం, ఏప్రిల్28, ప్రభాతవార్త ; మండలంలోని ఉరుకుంద గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో కురిసిన వర్షానికి పిడుగు పడి రైతు గట్టూరి నర్సా రెడ్డికి చెందిన ఒక వృషభం(ఎద్దు) మృతి చెందింది. ఎద్దు చనిపోవడంతో రైతుకు రూ.60 వేలు దాకా నష్టం వచ్చినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. రైతు గొట్టూరి నర్సా రెడ్డి మాట్లాడుతూ రెండు ఎద్దులతో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవాడనని, ఒక ఎద్దు పిడుగుపాటుకు మృతిచెందడంతో చాలా నష్టం వాటిల్లిందని వాపోయాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని ఆయన కోరాడు. ఈ యేడాది పంటలు కూడా సరిగా లేదని, పిడుగుపాటుకు ఎద్దు మృతిచెందడంతో కంటతడి పెట్టుకున్నాడు.

ఉరుసు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శిల్పా

మహానంది, ఏప్రిల్ 28, ప్రభాతవార్త: మహానంది మండలం నందిపల్లె గ్రామంలోని హాజరత్ మదార్ వలి ఉరుసు వేడుకల్లో శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం నందిపల్లె గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మదార్‌వలి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక ఫతేహాలు నిర్వహించుకున్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నంద్యాల రూరల్ సిఐ రవీంద్ర, ఎస్ ఐ నాగేంద్రప్రసాద్ బందోబస్తు నిర్వహించారు. ఈకార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గ సమన్వయ కర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, ఎంపిపి యశ్వశిని, మహానంది ట్రస్టుబోర్డు చైర్మన్ కొమ్మామహేశ్వర్‌రెడ్డి, మండల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో కురిసిన భారీవర్షం..ఇళ్ళలోకి చేరిన డ్రైనేజీ నీరు

- కాలువలలో పూడికను తీయాలని గ్రామ ప్రజల విన్నపం - అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం

మంత్రాలయం,ఏప్రిల్ 28.ప్రభాతవార్త: మంత్రాలయం మండలంలో శుక్రవారం భారీవర్షం కురిసింది. సుమారు ఏకధాటిగా గంటపాటు ఈ వర్షం కురిసింది. ముఖ్యంగా మండలంలోని మాధవరం, మంత్రాలయం, రాంపురం, కాచాపురం, రచ్చుమర్రి, మాలపల్లి, సింగరాజనహళ్ళి, వగరూరు, బూదూరు, వి. తిమ్మాపురం, సూగూరు, చిలకలదోణ, కల్లుదేవకుంట, చెట్నహళ్ళి తదితర గ్రామాల్లో ఈ భారీవర్షం కురిసింది. ఈ భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మండల పరిధిలోని మాధవరం గ్రామంలో కురిసిన ఈ భారీ వర్షానికి డ్రైనేజీ కాలువలు పొంగిపొర్లాయి. డ్రైనేజీ కాలువలలో పూడిక తీయకపోవడంతో వర్షపు నీరు కాలువలలో వెల్లకుండా ఇంటి పరిసరాలలో నిలిచాయి. ఎస్‌సి కాలనీ, బిసి కాలనీలలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. గతంలోనే డ్రైనేజీ కాలువలలో పూడిక తీయాలని అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదంటూ ఆయా కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడు వర్షం వచ్చినా ఇదే పరిస్థితి ఉంటుందని ప్రజలు తెలుపుతున్నారు. డ్రైనేజీ కాలువలు నిర్మంచని స్థలంలో వర్షపు నీరు ఏకంగా ఇళ్ళలోకే వస్తున్నట్లు తెలిపారు. గత మూడురోజుల క్రితం ఎస్‌సి కాలనీకి చెందిన ఓ మహిళకు డెంగ్యూవ్యాధి సోకినట్లు తెలిసింది. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతోనే ప్రజలు రోగాల బారిన పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన డ్రైనేజీ కాలువలు నిర్మించి, ప్రస్తుతం ఉన్న కాలువలలో పూడికను తీసివేసి గ్రామ ప్రజలను అనారోగ్యాల బారిన పడకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన హమీలన్నీ నెరవేర్చాం-పత్తికొండ ఎమ్మెల్యే

క్రిష్ణగిరి,ఏప్రిల్28,ప్రభాతవార్త : ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన హమీలన్నీ నేరవేర్చామని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. మండలంలోని బాపనదొడ్డి గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఆమె గ్రామానికి చేరుకోగానే వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు గజమాల, పూలతో, బాణసంచా కాల్చుతూ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలోని గడపగడపకు తిరుగుతూ అందరిని అప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలను ప్రజలకు వివరించారు. వైకాపా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జగనన్న సారధ్యంలో రాబోవు ఎన్నికల్లో పత్తికొండ ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని ఆమె ప్రజలను కోరారు. మా మద్దతు మీకే అంటూ మహిళలు, వృద్ధులు ఎమ్మెల్యేతో అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా కార్యదర్శి కంగాటి ప్రదీప్‌కుమార్‌రెడ్డి, క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి, జడ్పీటిసి కెఇ సుభాషిణీ, క్రిష్ణగిరి సొసైటీ చైర్మెన్ కంబాలపాడు బ్రహ్మానందరెడ్డి, మండల కన్వీనర్ వెంకటరాముడు, గూడెంపాడు శ్రీనాథ్‌రెడ్డి, కంబాలపాడు క్రిష్ణమూర్తి, కంబాలపాడు మహేశ్వరరెడ్డి, క్రిష్ణగిరి జయరాంరెడ్డి, అమకతాడు బాలు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో ముగిసిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

నందికొట్కూరు,ఏప్రిల్ 28,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చివరి రోజు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ సాయిబాబపేటలో ముగించారు. శుక్రవారం ఎమ్మేల్యే సాయిబాబపేటలో ఇంటింటికి తిరిగి పథకాలు వివరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన హామీలను, ఇవ్వని హామీలను నెరవేర్చాడని, ప్రతి పథకం అర్హులైన వారందరికి అందేలా చర్యలు తీసుకున్నారని, గతంలో పించన్లు కూడ సరిగా అందేవి కాదని, గ్రామపంచాయితీల వద్ద పడిగాపులు కాసేవారని, వాలెంటరీ వ్యవస్థ ద్వారా తెల్లవారక ముందే అవ్వతాతలకు అందుతున్నాయని, జగనన్న నువ్వే మా నమ్మకం, జగనన్నే మా భవిషత్తు కార్యక్రమాలలో ప్రజలు స్వచ్ఛందంగా కోట్లాది మంది మద్దతు తెలిపారని, స్వచ్ఛంధంగా తమ ఇళ్ళకు జగనన్న స్టిక్కర్లు అతికించుకుంటున్నారని ఎమ్మేల్యే తెలిపారు. సాయిబాబపేటలో రోడ్లు, డ్రైనేజీలు కావాలని కోరగా పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్లరబ్బానీ, సింగిల్ విండో చైర్మన్ సగినేల ఉశేనయ్య, మున్సిపల్ కమీషనర్ పి.కిషోర్, తహశీల్దార్ రాజశేఖర్‌బాబు, విధ్యుత్ ఏఇ రాములునాయక్, మున్సిపల్ డి.ఇ. నాయబ్‌రసూల్, కౌన్సిలర్ జాకీర్‌హుశ్శేన్, పట్టణ సి.ఐ.విజయ్‌బాస్కర్, వివిధ శాఖల అధికారులు, సచివాల సిబ్బంది, వాలెంటీర్లు, వైకాపా నాయకులు తమ్మడపల్లి విక్టర్, రిటైర్డ్ ఎస్సై జాన్, అయ్న్న, రమేష్, దామగట్ల రత్నం తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైసీపీలోకి చేరిక

బనగానపల్లె,ఏప్రిల్28,ప్రభాతవార్త: బనగానపల్లె నియోజకవర్గ పరిధిలోని కొలిమిగుండ్ల మండలం కమ్మవారిపల్లె గ్రామ పంచాయతీ మజరా గ్రామమైన లక్ష్మంపల్లె గ్రామానికి 20 కుటుంబాలు టీడీపీని వీడి బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. శుక్రవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు టీడీపీకి చెందిన గంగమ్మ శ్రీను, గమ్మ కిట్టు, గంగమ్మ రవి, గంగమ్మ పవన్, గంగమ్మ సుదర్శన్, గంగమ్మ సుధాకర్, గంగమ్మ వంశీధర్, బాలసుబ్బన్నగారి చిన్నకొండయ్య, పూజారి ప్రసాద్, పూజారి శ్రీను, ఎద్దుల పెద్ద కొండయ్య, దాసి శ్రీనివాసులు, బుజ్జన్నగారి సురేష్, పొన్నంపల్లె వెంకటేష్, శీనన్నగారి వెంకటేష్‌లు, బాలసుబ్రహ్మణ్యంగారి వినయ్, గంగమ్మగారి వెంకటేష్, పూజారి గంగాధర్, వెంకటపతి మధుసూదన్, తలారి వెంకటనాయుడు, నర్సా రెడ్డిగారి కిట్టులకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైఎస్సార్‌సీపీ కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ కమ్మవారిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో గల కమ్మవారిపల్లె, లక్ష్మంపల్లె గ్రామాలకు చెందిన కేవలం ఐదు కుటుంబాలు మాత్రమే వైసీపీని వీడి టీడీపీలో చేరడం జరిగిందని అయితే తాను శాసనసభ్యునిగా ఉన్న సమయంలో భూపంపిణీలో లబ్దిపొందిన నాయకులు నేడు వైసీపీని వీడి టీడీపీలో చేరడం వారి విజ్ఞతకే వదిలివేస్తున్నానని చెప్పారు. అదే విధంగా వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత కూడా అనేక పనులు చేయించుకున్న వారు నేడు కేవలం ఐదు కుటుంబాలు మాత్రమే టీడీపీలో చేరితే వారికి వ్యతిరేకంగా 20కుటుంబాలు నేడు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరడం జరిగిందని ఆయన తెలిపారు. కొంత మంది వైఎస్సార్‌సీపీని వీడి టీడీపీ పార్టీలో చేరడంతో తమ వైఎస్సార్‌సీపీలో దరిద్రం వెళ్లిపోయిందని కొలిమిగుండ్ల ప్రాంత ప్రజలు చర్చించుకోవడం జరుగుతుందని తెలిపారు. నేడు వైసీపీలో చేరిన వారందరికి తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని వారికి ఏ అవసరం వచ్చిన కూడా తాను అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల మండల వైసీపీ కన్వీనర్ అంబటి గురివిరెడ్డి, కమ్మవారిపల్లె గ్రామ సర్పంచ్ కొండయ్య, వైసీపీ నాయకులు అల్లు నాగేశ్వరరావు, ములకల రాంమోహన్, పోతూరి రంగయ్య, తమ్మినేని బాలయ్య, గంగిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, గంగిరెడ్డి రామేశ్వరరెడ్డిలతోపాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తా- ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

వెల్దుర్తి,ఏప్రిల్28,ప్రభాతవార్త : మండల కేంద్రమైన వెల్దుర్తిలో ప్రతి శుక్రవారం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వెల్దుర్తి ఎంపిడిఓ కార్యాలయానికి వచ్చిన ఆమె ఎంపిపి కార్యాలయంలో కూర్చున్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను విన్నారు. వాటి పరిష్కారానికి ఆమె చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆమెతో మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, సూదేపల్లి శరభారెడ్డి, నార్లాపురం సర్పంచ్ కోటిరెడ్డి, రామళ్లకోటరాధాక్రిష్ణారెడ్డి, మాధవస్వామి, బోగోలువెంకటరామిరెడ్డి, నర్సాపురం క్రిష్ణారెడ్డి, అల్లుగుండు శ్రీరాంరెడ్డి, జి.యస్.ఆరిఫ్, కమలాకర్ తదితరులు ఉన్నారు.

వెంకాయపల్లె ఎల్లమ్మను దర్శించుకున్న నందికోట్కూరు సివిల్ జడ్జి

కర్నూలు రూరల్, ఏప్రిల్ 28,ప్రభాతవార్త : మండలంలోని వెంకాయపల్లె గ్రామ సమీపాన వెలసిన వెంకాయపల్లె ఎల్లమ్మ అమ్మవారిని శుక్రవారం నందికోట్కూరు సివిల్ జూనియర్ జడ్జి తిరుమలరావు ఆయన సతీమణి దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనార్థం వచ్చిన జడ్జి దంపతులను ఆలయ చైర్మన్ బేతం కృష్ణుడు, ఆలయ ఈఓ సీతారామిరెడ్డిలు జడ్జి తిరుమలరావుకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు ఎల్లరాజు, కర్నూలు మండల వైసిపి నాయకులు గార్గేయపురం గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణకొట్కూరులో రైతు ఆత్మహత్య

నందికొట్కూరు,ఏప్రిల్ 28,ప్రభాతవార్త: మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరులో అప్పుల భాద తాళలేక కురువ చంద్రుడు (55) అనే రైతు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రైతుకు 4.20 ఎకరాల భూమిలో వేసిన పంటలకు గిట్టుబాటు దరలేక పోవడంతో చేసిన అప్పులు తీర్చలేక గురువారం రాత్రి గ్రామ సమీపంలోని కుంట వద్ద చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లుగా కుటుంబీకులు తెలిపారు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా పోలీసులు తెలిపారు.

తనయుడు వద్దు....నాన్న ముద్దు

నందవరం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త: దివంగత మాజీ మంత్రి బివి మోహన్‌రెడ్డిపై ఉన్న ప్రేమ, తెలుగుదేశం పార్టీపై ఉన్న అభిమానం ఆ నాయకులను పార్టీలో కొనసాగిస్తుందా అంటే అవుననే సమాధానం వ్యక్తం అవుతుంది. ఇందుకు నిదర్శనంగా నందవరంలో నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా వెలసిన ప్లేక్సిలే ఇందుకు తార్కాణంగా కనిపిస్తాయి. బివి మోహన్‌రెడ్డి తనయుడు బివి జయనాగేశ్వర్‌రెడ్డి వెనుక నడవడానికి తెలుగు తమ్ముళ్లు ఇబ్బందులుపడుతున్నారు. ఏవరిని వెంట పెట్టుకుంటారో ఎవరిని దూరం పెడతారో అంతుపట్టని వైనంగా మారింది నందవరంలో....1983 పార్టీ అవిర్భావం నుంచి దివంగత మాజీ మంత్రి బివి మోహన్‌రెడ్డి వెనకనడిచిన సీనియర్ నేతలను ఇంతవరకు పక్కనపెడుతూ వచ్చిన బివి నాగేశ్వర్‌రెడ్డి పార్టీ అదిష్టానం అదేశాల మేరకో లేక అందరిని కలుపుకొని పోవాలన్న దోరణిలోనో.. రాజకీయాన్ని రంగులుగా మార్చేశారు. ఈకారణంగానే పార్టీలోఉంటూ 9 సంవత్సరాలుగా బివికి దూరంగా ఉంటున్న నందవరం నాయకులు ఇటీవలనే కలుపుకుపోయారు. దీంతో మరో వర్గం దూరం అయిందని చెప్పాలి.